quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక




పండుగ సంధర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపు ( బుధవారం ) పత్రిక వెలువడదు. తిరిగి పునర్ధర్శనం గురువారం
- ఎడిటర్ -
క్విక్ టుడే

పాఠకులకు, ప్రకటనకర్తలకు,శ్రేయేభిలాషులకు,రిపోర్టర్‌లకు,మిత్రులకు
**ఉగాది శుభాకాంక్షలు**

క్విక్ టుడే QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 198 | మంగళవారం, ఏప్రిల్ 09 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# కొడంగల్‌పై కుట్రలు

- నన్ను కిందపడేయాలని చూస్తున్నారు
- కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశా
- 4 వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టును తీసుకొచ్చా
- కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర
- అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి?
- ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా?
- రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా?
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా?
- ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మండలాల వారీగా కాంగ్రెస్ నేతలతో సీఎం సమీక్ష
- భారీ మెజార్టీయే లక్ష్యంగా దిశానిర్ధేశం



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** కొడంగల్‌లో తనని కింద పడేయాలని కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని.. 75 ఏళ్లలో కొడంగల్‌కు ఎవ రూ చేయని అభివృద్ధి చేశానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొడంగల్ పర్య టనలో ఉన్న ఆయన సోమవారం సాయంత్రం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కొడంగల్‌కు తాను మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్ తీసుకొచ్చానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్ ప్రాంతాన్ని 4 వేల కోట్ల రూపాయలతో నారాయణపేట్– కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తీసుకొచ్చానని తెలి పారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా తీసుకొచ్చారా అని బీజేపీ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను సీఎం ప్రశ్నించారు. కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర చేస్తున్నారన్నారు."అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా? రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా? ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్ లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని స్పష్టం చేశారు.

మిగతా 3లో...



## కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

- 13 నుంచి జిల్లాల్లో బస్సుయాత్ర
- చేవెళ్ల నుంచి ప్రచారం ప్రారంభం

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13 నుంచి ఆయన ప్రజల్లోకి రానున్నారు. ఆ రోజు చేవెళ్ల బహిరంగ సభలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. బహిరంగ సభల కంటే బస్సు యాత్రల వైపే గులాబీ బాస్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రతి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి బస్సు యాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పాల్గొననున్నట్లు సమాచారం. చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచే బస్సు యాత్ర ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ నెల 13న కేసీఆర్ చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని

మిగతా 3లో...

## యువతకోసం కొత్త చట్టం తీసుకొస్తాం..!

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**సియో,(క్విక్ టుడే) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల మహిళల ఖాతాల్లోకి ఏటా లక్ష రూపాయలను జమ చేస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. ఇదిలా ఉంటే.. లోక్ సభ ఎన్నికల్లో మండల స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, కేంద్ర మంత్రి ఫగ్గన్‌సింగ్ కులస్తేపై కాంగ్రెస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఓంకార్‌సింగ్ మార్కమ్‌ను బరిలోకి దింపింది.

మిగతా 3లో...

## నిప్పులు కురిపిస్తున్న సూరీడు

భగభగ మండుతున్న ఎండలు

ఉదయం 9 గంటలకే ఎండవేడి

తెలుగురాష్ట్రాల్లో అల్లాడుతున్న జనం



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** లపై సూరీడు నిప్పులు కురిపిస్తున్నట్టే ఉంది తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి. భగభగ మండుతున్న ఎండలు మాడు మంటెక్కిస్తున్నాయి. ఉదయం 9 గంటలకే సూరీడు నిప్పులు చిమ్ము తుండటంతో జనం అల్లాడుతున్నారు. చాలాచోట్ల 40 డిగ్రీల టెంపరే చర్లు దాటిపోతున్నాయి. మరోవైపు వేడిగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా యి. బయటకు వెళ్లాలంటేనే జనం జంకుతున్నారు. ఉదయం ఎండ తీవ్రతతో వేర్వేరు పనులపై వెళ్లే వాళ్లంతా ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలు దాటితే ప్రధాన రహదారులు, కూడళ్లు నిర్మా నుష్యంగా మారుతున్నాయి. జాతీయ రహదారి సైతం వాహనాలు రాక పోకలు లేక ఖాళీగా కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. సాధారణంగా ఏప్రిల్‌లో 40 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. కానీ ఇప్పుడు 40 డిగ్రీల టెంపరేచర్లు క్రాస్ అవుతున్నాయి. మే నెల అప్పుడే వచ్చేసిందా అన్నట్టుగా సూరీడు నిప్పులు చిమ్ముతున్నాడు. ఇప్పుడే ఎండ మంట ఇలా ఉంటే.. మేలో సిట్యువేషన్ ఏంటి? రోకలి బండలు పగలడం ఖాయమేనా అన్న అనుమానాలు ఆందోళన



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

- మధ్యంతర బెయిల్ తిరస్కరించిన కోర్టు

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ తిరస్కరించింది. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా, బెయిల్ పిటిషన్ కొట్టేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది.

మిగతా 3లో...

## పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించాలి

- పూర్తిస్థాయిలో పంట కొనుగోలు చేయాలి
- సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించి, ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన మేరకే కొనుగోలు చేసి, రాష్ట్ర ప్రభుత్వం తరుఫున కొనుగోలు చేయాల్సిన వాటా గురించి మౌనంగా

మిగతా 3లో...

## కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈశాన్య ప్రాంతం

- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నిర్లక్ష్యమే
- ఇప్పుడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది
- ఈ ప్రాంత యువకుల ప్రతిభపై పూర్తి విశ్వాసం ఉంది
- అస్సాం ట్రిబ్యూన్ ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ఈశాన్య ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఒకప్పుడు వివ క్షకు గురై పాడుబడిన ప్రాంతంగా ఉన్న ఈశాన్య ప్రాంతం విస్తారమైన ప్రాంతంగా మారిందని ప్రధాని మోదీ వివరించారు. ప్రధాని మోదీ అస్సాం ట్రిబ్యూన్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విష యాల గురించి మాట్లాడారు. ఈశాన్య రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అన్ని రంగాలలో ఈ ప్రాంత యువకుల ప్రతిభపై తనకు పూర్తి విశ్వాసం ఉం దని మోదీ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈశాన్య ప్రాంతంలో వివక్ష నెలకొందని.. తాము అధికారం చేపట్టిన నాటినుంచి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా మణిపూర్ విధ్వంసం గురించి కూడా మాట్లాడారు. సంవత్సరాలుగా ఈశాన్య ప్రాంతాలను సందర్శిస్తున్నందున, ఆ ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ల గురించి మీకు బాగా తెలుసునని మేము భావిస్తున్నాము. మీరు భారత ప్రధానిగా పదేళ్ల పదవీకాలంలో ఏ సమస్యలను పరిష్కరించగలిగారు? అన్న ప్రశ్నకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బదులిస్తూ.. స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలపాటు ఈశాన్య రాష్ట్రాలు అట్టడుగున ఉండేవంటూ పేర్కొన్నారు.

మిగతా 3లో...



## సిఎం రేవంత్‌కు తప్పిన ముప్పు

కాన్వాయ్‌లో పేలిన టైరు

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. రేవంత్ కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారు టైర్ పంక్చర్ అయి ఒక్కసా రిగా పేలింది. దీంతో కారు సడెన్‌గా ఆగిపోయింది. హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్లే సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడా వద్ద

మిగతా 3లో...

# పెళ్లి వేడుకల్లో కత్తిపోట్ల కలకలం

## - తాగిన మైకంలో రెచ్చిపోయిన ఇద్దరు వ్యక్తులు
## - వరుడితో సహా ఐదుగురికి తీవ్ర గాయాలు



**చెన్నూర్, ఏప్రిల్ 08.క్విక్ టుడే న్యూస్:**

పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీలో తాగిన మైకంలో కత్తులతో దాడి చేసిన ఘటన కలకలం సృష్టించింది. ఆదివారం రోజున ఎమ్మెల్యే కాలనీకి చెందిన నెన్నెల కిరణ్ పెళ్లి రిసెప్షన్ వేడుకలో రాత్రి సుమారు 11గంటల ప్రాంతంలో అదే కాలనీ కి చెందిన ఆకుల సంజీవ్, పందుల సమ్మయ్య అనే ఇద్దరు వ్యక్తులు తాగిన మత్తులో పందెంకోడి కత్తులతో విచక్షణారహితంగా జరిపిన దాడిలో పెళ్ళికొడుకు కిరణ్ తో పాటు మరో ఐదుగురికి తీవ్ర గాయలయ్యాయి. నెన్నల కిరణ్, చింతకింది చరణ్ ఇరువురి పరిస్థితి విషమించగా కుటుంబ సభ్యులు హుటాహుటిన మేలైనా వైద్య నిమిత్తం కరీంనగర్ తరలించారు. సంఘటనా స్థలానికి జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు సందర్శించి, దాడికి పాల్పడిన సంజీవ్ తన మేన కోడలు పాతర్ల కార్తీక్ అనే యువకుడితో చనువుగా మాట్లుడుతున్న క్రమంలో కోపోద్రిక్తుడు అయిన సంజీవ్ సమ్మయ్య అనే మరో వ్యక్తితో కలిసి పెళ్లి వేడుకల్లో కోడిపుంజుకు కట్టే కత్తులతో దాడికి పాల్పడగా, పెళ్లి కొడుకుతో సహా పలువురికి తీవ్ర గాయలయ్యాయని, దాడికి పాల్పడిన ఇరువురిని అదుపులోకి తీసుకొని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై

# కాంగ్రెస్ లో చేరిన యువకులు

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి
### 30, 41వ వార్డు నుంచి మంత్రి క్యాంపు కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ





**నల్లగొండ జిల్లా ప్రతి నిధి. ఏప్రిల్ 8 (క్విక్ టుడే ) :**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నఅభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని 30, 41 వ వార్డులకు చెందిన 80 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించారని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఉన్న అభిమానంతో ఎంతోమంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న యువకులను అప్పటి బీఆర్ఎస్ పార్టీ నేతలు వేధింపులకు గురి చేయడంతో తప్పని పరిస్థితుల్లో పార్టీ మారారని అన్నారు. మళ్లీ వారంతా తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.వివిధ కారణాలతో గతంలో కాంగ్రెస్ పార్టీని వీడి తిరిగి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేసే ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నల్లగొండ నియోజక వర్గంలో గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వచ్చిన మెజార్టీ కంటే ఎంపీ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందు 41వ వార్డు నుంచి మంత్రి క్యాంపు కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ అసెంబ్లీ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బాబా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, జూలకంటి సైదిరెడ్డి, మామిడి కార్తీక్, సిద్దు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నాగార్జున గౌడ్, మహేష్ అలియాస్ కోటి, వెంకటేష్,శరత్,గురువేందర్, హనీఫ్,సంకీర్తన్ రెడ్డి, అరుణ్,అఖిల్,వినీత్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.




## సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా

# జాగ్రత్త వహించాలి

### నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8 (క్విక్ టుడే ) :** విద్యార్థినులు, మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్ బుక్,వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో జాగ్రత్త గా ఉండాలని జిల్లా ఎస్పీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళ రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు పటిష్టమైన నిఘా షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలకు, యువతులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని అన్నారు.విద్యార్థునులు మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో మెసేజ్ లు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తుంటారని అన్నారు. అలాంటి మెసేజ్ లకు స్పందించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# కోడి కత్తులతో దాడి చేసిన నిందితులు అరెస్ట్




**చెన్నూర్, ఏప్రిల్ 08. క్విక్ టుడే న్యూస్:**
చెన్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే కాలనిలో పెళ్లి విందులో కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఇద్దరు నిందతులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు చెన్నూర్ సీఐ రవీందర్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితులు ఆకుల సంజీవ్ ఏ శ్యామ్, పందులు సమ్మయ్యలను అరెస్ట్ చేసి వారి వద్ద కోడి కత్తులు, రక్తం మరకలు గల బట్టలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**పశు సంవర్ధక శాఖ జిల్లా ఏడీ డాక్టర్. అయిలయ్య**



**గుండాల, క్విక్ టుడే :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో ఉన్న రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకొని రైతులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ అయిలయ్య పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని సూచించారు. గుండాల మండలంలోని మాసన్ పల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు, కార్యక్రమంలో భాగంగా 184 పశువులకు టీకాలు వేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ యాకుబ్ వి ఏ ప్రవీణ్, గోపాలమిత్ర లు గోవిందు, శ్రీను, కృష్ణ, నరేష్ శేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నేడు బీజేపీలో చేరనున్న పిల్లి రామరాజు యాదవ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 8. (క్విక్ టుడే) :**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు. కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డితో, అధిష్టాన పెద్దలతో నల్లగొండ పట్టణానికి చెందిన ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ఈనెల 9న రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకొనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి దాదాపు 30వేల ఓట్లు సాధించారు. కేంద్ర ప్రభుత్వం..మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలకు ఆకర్షతులై చేరిక కు రంగం సిద్ధం చేసుకున్నారు. రామరాజు యాదవ్. ఇటీవల తన రాజకీయ భవిష్యత్తు పై అనుచరులు.. కార్యకర్తలు.. అభిమానులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ లో చేరాలని మొదట భావించిన, అనుచరులు బీజేపీ లో చేరాలని ఒత్తిడితెచ్చినట్లు సమాచారం. బీజేపీ రాష్ట్ర అధిష్టానం తో మంతనలు జరిపారు. రాష్ట్ర స్థాయి లో సమూచిత స్థానం కల్పించేందుకు బీజేపీ హామీ ఇచ్చినట్లు తెలిసింది. రామరాజు చేరిక తో నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం తో పాటు పార్లమెంట్ స్థాయి లోనూ బీజేపీ బలపడనుంది.

# క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 8. (క్విక్ టుడే) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పండుగని , జీవితంలో వచ్చే కష్టసుఖాలను అందరూ అనుభవించాలని గుర్తు చేసేదే ఉగాది పచ్చడి అని ఆయన చెప్పారు. క్రోధి సంవత్సరాది కాలం ప్రజలందరికీ కలిసివచ్చి, అందరూ కూడా సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన తెలిపారు. యువత ఈ సంవత్సర కాలంలో తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

(మొదటి పేజీ తరువాయి)

# నిప్పులు కురిపిస్తున్న సూరీడు

కలిగిస్తున్నాయి. ఎండే కదా అని అశ్రద్ధ చేస్తే వడదెబ్బ బారినపడటం ఖాయం. బయటకెళ్లే సమయంలో గొడుగు, టోపీ లాంటివి రక్షణగా తీసుకెళ్లాలి. వీలైనంత వరకు తెలుపు రంగు దుస్తులు ధరిస్తే ఎండ బారి నుంచి కాపాడుకోవచ్చు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు సమీపంలో ఉండే దుకాణాల దగ్గరకు వెళ్లి చల్లదనం ఎక్కువగా ఉండే శీతల పానీయం తాగేందుకు ప్రయత్నించకూడదు. ఎక్కువ చల్లదనం ఉండే పానీయం తాగే సమయంలో శరీర ఉష్ణోగ్రతలో తేడా వచ్చి ఇబ్బందికి గురయ్యే అవకాశం ఉంటుంది. మంచినీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు లాంటివి వెంట తీసుకెళ్లడం మంచిదని సజెస్ట్ చేస్తున్నారు డాక్టర్లు.

# కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యానికి

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య ప్రాంత ప్రజలకు సవతి తల్లిలా వ్యవహరించాయి. ఎందుకంటే వారికి ఈ ప్రాంతంలో సంభావ్య ఎన్నికల లాభాలు చాలా తక్కువగా ఉన్నాయి. వారికి, ఈశాన్య చాలా దూరం.. దాని అభివృద్ధికి కృషి చేయడం కూడా కష్టంగా భావించాయన్నారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, ఈశాన్య రాష్ట్రాల స్థితిని మార్చాలనేది తన దృఢ నిబద్ధత.. ఒంటరితనం, అజ్ఞానం, విధానాన్ని ఏకీకరణ విధానంతో భర్తీ చేసామంటూ తెలిపారు.గత 10 సంవత్సరాలలో ఈశాన్య ప్రాంతాల ఒంటరితనాన్ని ఎలా అంతం చేసామో.. తూర్పున భారతదేశం గేట్‌వేగా ఎలా అభివృద్ధి చేశామో గమనించవచ్చు.. అంటూ తెలిపారు. తాను దాదాపు 70 సార్లు ఈశాన్య ప్రాంతాలను సందర్శించానని.. ఇది బహుశా తనకు ముందు ఉన్న ప్రధానమంత్రులందరూ చేసిన మొత్తం సందర్శనల కంటే ఎక్కువ అన్నారు. 2015 నుంచి కేంద్ర మంత్రులు 680 కంటే ఎక్కువ సార్లు ఉత్తర తూర్పు ప్రాంతాలను సందర్శించారన్నారు. ప్రజల ఇంటి వద్దకే పాలనను తీసుకెళ్లడం ద్వారా ఈశాన్య ప్రాంతం చాలా దూరంలో ఉందన్న అభిప్రాయాన్ని మార్చుకున్నామన్నారు.. ఆజ్ ఈశాన్య నా ఢిల్లీ సే దూర్ హై.. ఔర్ నా దిల్ సే దూర్ హై! అంటూ మోదీ వివరించారు. గత ఐదేళ్లలో, ఈ ప్రాంత అభివృద్ధికి తాము చేసిన పెట్టుబడులు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదా మరే ఇతర ప్రభుత్వాలు కేటాయించిన నిధుల కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ.. అన్నారు. గత దశాబ్దంలో జరిగిన మౌలిక సదుపాయాల అభివృద్ధి ఈ ప్రాంతాన్ని మునుపెన్నడూ లేని విధంగా దేశంలోని ఇతర ప్రాంతాలతో, ప్రపంచంతో అనుసంధానించిందన్నారు. ప్రజల జీవితాలను సులభతరం చేసిన బోగీబీల్ వంతెన, భూపేన్ హజారికా సేతు వంటి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న క్లిష్టమైన కనెక్టివిటీ ప్రాజెక్ట్‌లను తాము నెరవేర్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇటీవల, 13,000 అడుగుల ఎత్తులో నిర్మించిన సెల టన్నెల్‌ను ప్రారంభించే అవకాశం తనకు లభించిందన్నారు. ఈశాన్య యువశక్తి, వారి ప్రతిభ, వారి నైపుణ్యం, వారి శక్తిపై నాకు నమ్మకం ఉందని మోదీ వివరించారు. విద్య, క్రీడలు, వ్యవస్థాపకత, అనేక ఇతర రంగాలలో వారికి తలుపులు తెరిచామన్నారు. 2014 నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు రూ.14,000 కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. దేశంలోనే తొలి క్రీడా విశ్వవిద్యాలయం మణిపూర్‌లో ప్రారంభమైందన్నారు. మేము 8 రాష్ట్రాలలో 200 కంటే ఎక్కువ ఖేలో ఇండియా కేంద్రాలను నిర్మిస్తున్నామని.. గత దశాబ్దంలో ఈ ప్రాంతం నుండి 4,000 కంటే ఎక్కువ స్టార్టప్‌లు ఉద్భవించాయన్నారు. పండ్ల ఎగుమతి, సేంద్రీయ వ్యవసాయం, మిషన్ ఆయిల్ పామ్ వంటి వాటిని తీసుకురావడంతో ఈ ప్రాంతంలో వ్యవసాయం అభివృద్ధి చెందుతోందన్నారు. ఇలా నేడు, ఈశాన్య ప్రాంతం అన్ని రంగాలలో ముందు ఉందని తెలిపారు. తిరుగుబాట్లు, చొరబాట్లు.. సంస్థాగత నిర్లక్ష్యానికి సంబంధించిన సుదీర్ఘ చరిత్ర ఉందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. తిరుగుబాటుదారులను దృఢంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నామని .. అయితే అదే సమయంలో, సామాన్య ప్రజలు చాలా శ్రద్ధతో.. కరుణతో వారికి చేరువయ్యేలా ప్రణాళికలు రచించామన్నారు. ఫలితంగా, తాము తిరుగుబాటును గణనీయంగా నియంత్రించినప్పటికీ, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోగలిగామని.. శాంతిని నిర్ధారించగలిగామని తెలిపారు. గత పదేళ్లలో మొత్తం 11 శాంతి ఒప్పందాలు కుదిరాయంటూ మోదీ పేర్కొన్నారు. ఇది గత ఏ ప్రభుత్వ హయాంలో చూడని అపూర్వమైన అభివృద్ధి అన్నారు. 2014 నుండి 9,500 మందికి పైగా తిరుగుబాటుదారులు లొంగిపోయారని.. 2014తో పోలిస్తే, 2023లో తిరుగుబాటు ఘటనలు 71 శాతం తగ్గాయన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని భాగాలను చైనా సంవత్సరాలుగా తమ భూభాగాలుగా పేర్కొంటున్న విషయంపై మాట్లాడుతూ.. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశం అంతర్భాగంగా ఉంది.. ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నేడు అభివృద్ధి పనులు అరుణాచల్, ఈశాన్య ప్రాంతాలకు సూర్యుని తొలి కిరణాలలా చేరుతున్నాయన్నారు. మణిపూర్‌లో పరిస్థితి గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. సున్నితంగా ఎదుర్కోవడం తమ సమిష్టి బాధ్యత అని నమ్ముతున్నామన్నారు. ఇప్పటికే పార్లమెంటులో దీని గురించి మాట్లాడానని.. ఘర్షణను పరిష్కరించడానికి పరిపాలనా యంత్రాంగాన్ని మోహరించామన్నారు. శాంతి, సామరస్యాన్ని కాపాడేందుకు నిరంతరం కృషిచేస్తున్నామన్నారు. భారత ప్రభుత్వం సకాలంలో జోక్యం చేసుకోవడం, మణిపూర్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాల కారణంగా రాష్ట్ర పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించిందన్నారు. వివాదం తారాస్థాయికి చేరుకున్న సమయంలో హోంమంత్రి అమిత్ షా మణిపూర్‌లో ఉండి, వివాదాన్ని పరిష్కరించడంలో సహాయపడటానికి సమావేశాలు నిర్వహించారన్నారు. ప్రస్తుతం సహాయ, పునరావాస ప్రక్రియ కొనసాగుతోందని మోదీ తెలిపారు. మిజోరంలో మయన్మార్ నుంచి చొరబాట్లపై మోదీ మాట్లాడుతూ.. మయన్మార్‌లోని అంతర్గత పరిణామాల కారణంగా భారతదేశంలోకి మయన్మార్ జాతీయుల ప్రవాహం ఎక్కువగా ఉందన్నారు. ఇది నేరుగా భారతదేశంపై, ముఖ్యంగా మన ఈశాన్య రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందన్నారు. కాబట్టి మేము ఈ సమస్యను మయన్మార్ అధికారులతో లేవనెత్తామని.. చొరబాట్లను నిరోధించడానికి, మన సరిహద్దులను సురక్షితంగా ఉంచడానికి, ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు.

# పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించాలి

ఉండడం రైతులను అవమానించడమే అవుతుందని చెప్పారు. ఈ మేరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మెదక్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాల్లోని 20,829 ఎకరాల్లో ఈసారి రైతులు పొద్దు తిరుగుడు పువ్వు పంట పండించారు. ఈ పంటకు మార్కెట్లో కనీస మద్దతు ధర లభించడం లేదని నేను ఈ ఏడాది ఫిబ్రవరి 22న ప్రభుత్వానికి లేఖ రాశాను. దానికి స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పువ్వు పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. దాని ప్రకారమే మార్కెట్లలో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. అయితే రైతుల నుంచి వచ్చిన మొత్తం దిగుబడిని కొనుగోలు చేయకుండా, కేవలం కేంద్ర ప్రభుత్వం తన వాటాగా సేకరించాలనుకున్న మేరకే కొనుగోలు చేశారు. మిగతా పంటను ప్రస్తుతం కొనుగోలు చేయడం లేదు. దీంతో 75 శాతం పంటను రైతులు చాలా తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవాల్సి వస్తున్నది. రాష్ట్రంలో 1,65,800 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు పంట దిగుబడి వస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం తన నిధులతో కేవలం 37,300 క్వింటాళ్లు మాత్రమే కొనడానికి అంగీకరించింది. మార్కెట్లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో, వారు నిర్దేశిరచుకున్న లక్ష్యం ప్రకారం మాత్రమే సేకరణ జరిపారు. మొత్తం పంటలో కేవలం 25 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మిగతా 75 శాతం పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్లూ రైతులు పండించిన చివరి గింజ వరకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు తెరిచి, పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఈ సారి కూడా రైతులు పండించిన చివరి గింజ వరకు కనీస మద్దతు ధర అయిన రూ.6,760 చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# యువతకోసం కొత్త చట్టం

ఈ క్రమంలో.. సియోని జిల్లాలోని ధనోరాలో రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు గ్యారెంటీ అప్రెంటీస్‌షిప్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. తమ మేనిఫెస్టోలో మూడు నాలుగు విప్లవాత్మకమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు, వెనుకబడిన తరగతులు, పేద కుటుంబాలకు చెందిన మహిళల బ్యాంకు ఖాతాలకు లక్ష రూపాయలను బదిలీ చేయడం వంటివి. ఈ విధంగా తాము ప్రతి నెలా మీ ఖాతాలకు వేల రూపాయలు పంపుతామని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లకు చెల్లించే మొత్తాన్ని రెట్టింపు చేస్తామని మేనిఫెస్టోలో ఉంచామని రాహుల్ గాంధీ చెప్పారు. నిరుద్యోగ యువతకు రాహుల్ గాంధీ హామీల వర్షం కురిపించారు. దేశంలోని ప్రతి నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగంలో ఒక సంవత్సరం అప్రెంటిస్‌షిప్ పొందేలా తాము కొత్త చట్టాన్ని కూడా తీసుకువస్తామని తెలిపారు. ఆ సమయంలో వారికి జీతభత్యం అందిస్తామన్నారు. శిక్షణ పూర్తయ్యాక మంచి పనితీరు కనబరిస్తే అదే చోట ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. మరోవైపు.. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఉద్యోగాల్లో కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలికి, ప్రభుత్వ రంగంలోని 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అంతేకాకుండా.. రైతులు తమ పంటలకు సరిపడా ఎంఎస్‌పి వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేస్తుందని, దీని కోసం వారు చాలా కాలంగా ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు.

# కొడంగల్‌పై కుట్రలు



ఓట్ల కోసం మతాల మధ్య గొడవలు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారని.. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ మళ్లీ ఓటేస్తే చంద్రమండలానికి రాజవుతారా అని మండిపడ్డారు."మనల్ని దెబ్బ తీయడానికి పన్నాగాలు పన్నుతున్నారు. ఇది రేవంత్ రెడ్డిని దెబ్బతీయడం కాదు.. కొడంగల్ అభివృద్ధిని దెబ్బతీయడం. నేను ఎక్కడున్నా నా గుండె చప్పుడు కొడంగల్ మాత్రమే. కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. నాతో కొట్లాడే హక్కు మీకుంది. పట్టు పట్టి పని చేయించుకునే అధికారం మీకుంది. రాష్ట్రానికే నాయకత్వం వహించే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి 50వేల మెజారిటీ అందించాలి. కొడంగల్ పై జరిగే కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను 14 సీట్లలో గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకు తగ్గట్టుగానే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు, శ్రేణులకు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటుపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. కొడంగల్‌లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తీసుకురావడంపై దృష్టి సారించారు. సోమవారం (ఏప్రిల్ 8) మండలాలవారీగా కాంగ్రెస్ నేతలతో సమీక్ష నిర్వహిస్తున్నారు. నేతలకు, కార్యకర్తలకు ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ తరపున మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇక బీజేపీ తరపున మాజీమంత్రి డీకే అరుణ బరిలో ఉన్నారు. కచ్చితంగా ఈసారి ఎంపీగా గెలవాలని భావిస్తున్న డీకే అరుణ.. ఇందు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి మరోసారి ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. మూడు పార్టీలకు మహబూబ్‌నగర్‌లో పట్టు ఉండటంతో.. ఇక్కడ త్రిముఖ పోటీ ఉండొచ్చనే ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధించడంపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి పెట్టారు.

# కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల

జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎండిన పంటలను పరిశీలించాలని కేసీఆర్ ఇటీవల పొలంబాట పట్టారు. అందులో భాగంగా ఈ నెల 5న కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. పలు నియోజకవర్గాల్లో ఎండిన పంటలు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు ధైర్యంగా ఉండాలని.. బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పలువురు రైతులు ఆయనకు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గులాబీ బాస్ దృష్టికి తెచ్చారు. మంచినీళ్లకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కొందరు చెప్పారు. దీనిపై స్పందించిన కేసీఆర్.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు జనగామసూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో కేసీఆర్ పర్యటించారు. తెలంగాణలో అన్నదాతలు మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుందని అనుకోలేదని.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అంతా ఆలోచించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. పంటలు పరిశీలించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న తెలంగాణకు స్వల్ప కాలంలోనే ఈ దుస్థితి ఎందుకు రావాలి.?. సాగునీళ్లు ఇస్తారని నమ్మి రైతులు పంటలు వేసుకున్నారని.. ముందే చెబితే వేసుకునే వాళ్లం కాదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఇంత కష్టకాలం వస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు.' అని కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.


# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

సీబీఐ స్పెషల్ కోర్ట్ జడ్జి కావేరి భవేజా కవితకు బెయిల్ నిరాకరిస్తూ తీర్పును వెలువరించారు. ఏప్రిల్ 4న కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం.. మహిళగా, ఎమ్మెల్సీగా ఉన్నందున.. ముఖ్యంగా తన చిన్న కుమారుడుకి 11వ తరగతి పరీక్షలు ఉన్నందున ఏప్రిల్ 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఈ మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. అయితే కవిత చిన్నకొడుకు ఒంటరిగా ఏం లేడు. 22 ఏళ్ల సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నాడు. కవితను ఆమె ముగ్గురు సిస్టర్స్ ములాఖత్ అయ్యారు. అబ్బాయి చూసుకోవాడానికి కుటుంబ సభ్యులు ఉన్నారు. పరీక్షలు ఉన్నాయని మధ్యంతర బెయిల్ అడుగుతున్నారు, కానీ పరీక్షల్లో కొన్ని ఇప్పటికే అయిపోయాయి. కవిత కుమారుడికి ఎగ్జామ్ యాం÷-జగైటీ ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదు అని ఈడీ తరపు న్యాయవాది తెలిపారు. కవితకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయి. లిక్కర్ కేసు ఎ÷-లాన్ చేసింది కవిత. కవిత మొబైల్ ఫోన్లను మార్చారు. ఆధారాలు ధ్వంసం చేశారు. ఫోన్లలో సమాచారాన్ని డిలీట్ చేశారు. 9 ఫోన్లలో డేటా డిలీట్ చేశారు. మొత్తం 10 ఫోన్లను ఫోరెన్సిక్ లాబ్‌కు పంపాం. 9 ఫోన్లను ఫార్మాట్ చేశారు. లిక్కర్ కేసులో కవిత పాత్రపై దర్యాప్తు కొనసాగుతుంది. కవిత బ్యాంకు ఖాతాలు, ఐటీఆర్ వివరాలు,కుటుంబ వ్యాపార వివరాలు ఇవ్వలేదు. ఫోరెన్సిక్ లాబ్ డేటా ప్రకారం 4 ఫోన్లు ఫార్మాట్ చేయబడ్డాయి. ఈ కేసులో వందల కొద్దీ డిజిటల్ పరికరాల్లో డేటా డిలీట్ చేయబడింది. కేసు దర్యాప్తు కీలక దశలో ఉంది.. ఈ సమయంలో కవితకు బెయిల్ ఇవ్వడం కేసు దర్యాప్తుకు ఆటంకం కలుగుతుంది. లిక్కర్ వ్యాపారంలో కవిత వాటా 33 శాతం. మాగుంట రాఘవరెడ్డి వాటా 33 శాతం. దినేష్ అరోరా అప్రూవర్ మారాకా అన్ని విషయాలు చెప్పాడు. వంద కోట్ల రూపాయలు కవిత ఆలోచన మేరకే ఆమ్ ఆద్మీ పార్టీకి ముడుపుల రూపంలో ఇచ్చారు. బుచ్చిబాబు ఫోన్ నుంచి డేటా రికవరీ చేశాము. ఆ డేటా ఆధారంగా కవితను విచారించాము. అరుణ్ పిళ్ళైతో కవితను విచారించాము. అప్రూవల్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారు' అని న్యాయవాది జోయబ్ హోస్సేన్ వెల్లడించారు. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను జడ్జికి సమర్పించారు. అలాగే కవితకు బెయిల్ ఇవ్వాలన్న వాదనను తిరస్కరించాలని కోర్టును ఈడీ తరపు న్యాయవాది జోయబ్ హోస్సేన్ కోరారు. ఈడీ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం కవితకు బెయిల్‌ను నిరాకరించింది.

# సిఎం రేవంత్‌కు తప్పిన ముప్పు

ఈ ఘటన జరిగింది. టైర్ పేలడంతో అందరూ భయంతో ఉలిక్కిపడ్డారు. వెంటనే వాహనాల నుంచి బయటకు వచ్చారు. కాన్వాయ్‌లో వెళ్తున్న నాయకులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం పేలిన టైర్లు రిపేర్ చేయడంతో మళ్లీ కొడంగల్‌కు బయలు దేరారు.గతేడాది మార్చిలోనూ రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రాజన్న సిరిసిల్ల జిల్లా రావుపేటలో రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు.. అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి కాన్వాయ్‌లో ముందున్న కారును ఢీకొట్టింది. దీంతో వరుసగా ఆరు కార్లు ఒకదానికి ఒకటి గుద్దుకున్నాయి. అయితే ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. మొత్తం ఏడు కార్లు ధ్వంసమ య్యాయి. కాగా సీఎం రేవంత్ సోమవారం కొండగల్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో లోక్ సభ ఎన్నికలపై సన్నాహక సమానేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్ధేశర చేశారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. ప్రత్యేక దృష్టి చెప్పారు సీఎం.

# క్రోధినామ ఉగాదికి ఆహ్వానం!






ఉగాది అంటే యుగారంభమని పురాణ ప్రవచనం. మనకు కొత్త వసత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. వస్తం మొదలవుతుంది. .పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యవతారి యైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడు తుందని కూడా చెప్పబడుతుంది. ఈ యేడు క్రోధి నామ సవంత్సరం. మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తరవాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం క్రోధినామం లోకి ప్రవేశిస్తున్నాం. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాది. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుందాం. కొత్త సంవత్సరంలో వస్తున్న ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలని ఆకాంక్షిద్దాం. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం. జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృస్వరూపం. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. క్రోధి నామ సంవత్సరం మంగళవారం నాడు వస్తోంది. కాబట్టి రాజు కేతువుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది.

# ఉగాది పచ్చడిలో ఔషధ గుణాలు



**తిరుపతి,ఏప్రిల్8**: ఉగాది పచ్చడిలో ఉపయోగించే పదార్థాలన్నీ ఆరోగ్య పరిరక్షణకు ఉపయుక్తమయ్యే దివ్య ఔషధాలే. ఉగాది అనగానే పచ్చడి గుర్తుకు రావటం అతి సహజం. ఈ పచ్చడిలో ఉండే షడ్రుచులు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. అలాగే ఔషధ గుణాలూ ఉన్నాయి. ఉగాది పచ్చడి సేవనం వల్ల ఆరోగ్యం బాగుంటుందని నమ్మకం. ఉగాది రోజు మనం తినే ఆహారంలో షడ్రుచులు ఉంటాయి. వీటిలో ఏది లేకున్నా ఉగాది పచ్చడి సంపూర్ణం కాదు. ఆరోగ్యం పరిపుష్టం కోసమే ఇలా పెట్టారని పెద్దలు ఏనాడో చెప్పారు. మనశరీరం ఓ పద్ధతి ప్రకారం నిర్మితమై ఉంటుంది. అందుకే ఈ రుచులను సమపాళ్లల్లో ఎల్లవేళలా తీసుకోవచ్చు. శరీర అవయవాలు పనిచేయాలంటే దానికి తగ్గట్లుగా అవసరమైన ఆహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే పండగల రోజు అయినా వీటిని ఖచ్చింతంగా ఇవ్వాలని పెద్దలు నిర్ణయించి పెట్టారు. ఆరోగ్యానికి హాని కలిగించే సూక్ష్మ క్రిములను సంహరించే శక్తి వేపపూతకి ఉందని అందరికీ తెలిసిన విషయమే. ఉగాది ఆరోగ్యకరమైన పండగానే చెప్పుకోవాలి. శక్తి పెరుగుతుందని అంటున్నారు. అంటే కష్టం వచ్చినా, సుఖం వచ్చినా సమానంగా స్వీకరించాలనే చక్కటి సూచన చేస్తూ మన పెద్దలు ఈ పచ్చడిని ప్రసాదంగా స్వీకరించే అలవాటును పెట్టారు. అయితే ఉగాది రోజు వీటన్నిటిని మిశ్రనమంగా పచ్చడి చేసుకుని తీసుకోడం ఆచారంగా వస్తోంది. ఉగాది రోజు చేసుకునే వంటకాలు, పచ్చడి వెనక ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. ఉగాది రోజున చేసే ఉగాది పచ్చడిలో అన్నీ ఆరోగ్య లక్షణాలు ఉంటాయి. తీపి, చేదు, వగరు, ఉప్పు, కారం, పులుపుల మేళవింపుతో చేసే ఈ పచ్చడి అందించే రుచుల్లో దాగివున్న ఆరోగ్య రహస్యాలు ఉన్నాయని వైద్యులు సూత్రీకరిస్తారు. ఈ పచ్చడి కోసం నోరూరని తెలుగువారు ఉండరు. ఆయుర్వేదం ప్రకారం షడ్రుచులు మధుర, ఆమ్ల, లవణ, ఉప్పు, కటు, తిక్త రసాలు. మధుర రసం అంటే తీపి కూడా శరీరానికి అవసరం. ఇది వాతాన్ని తగ్గిస్తుంది, అవయవాలకు శక్తినిస్తుంది. శరీరానికి బలం, వర్ణం ఇస్తుంది. పైత్యం, దప్పికలను తగ్గిస్తుంది. చర్మానికి, కంఠానికి మృదుత్వాన్నిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు తద్వారా బరువును పెంచు తుంది. అధిక నిద్రకు దారితీస్తుంది. చర్మ సమస్యలు, క్రిములు పెరుగుతాయి. కఫాన్ని పెంచుతుంది. ఆమ్ల రసం అంటే పులుపు నోటిలో లాలాజలాన్ని పెంచుతుంది. ఆహారానికి రుచిని, శరీర పుష్టిని ఇస్తుంది. వాత, కఫాలను తగ్గిస్తుంది. శరీర బరువును నియంత్రిస్తుంది. మానసికోల్లాసాన్ని ఇస్తుంది. లవణ రసం చాలా తక్కువ ప్రమాణంలో తీసుకోవాలి. కణజాల పనితీరుకు లవణం అవసరం. జ్వరం, వడదెబ్బలు రాకుండా నివారిస్తుంది. వచ్చినప్పుడు లవణరసం ఉన్న పదార్థాలను తీసుకుంటే నీటిశాతం సమతుల్యం అవుతుంది. ఆహారం త్వరగా అరిగేటట్లు చేస్తుంది. విసర్జన సక్రమంగా ఉండేట్లు చేస్తుంది. దీన్ని మోతాదు మించి తీసుకుంటే గుండె, కిడ్నీలకు ప్రమాదం. ఉప్పు కఫాన్ని బయటకు పంపుతుంది. ఎక్కువైతే చర్మం, వెంట్రుకలు, దంతాలకు హాని చేస్తుంది. కారం శరీరంలోని కణాలను ఉద్రేకపరిచి, వేడిని పెంచుతుంది. మంటను పుట్టిస్తుంది. నోటిని పొడిబారేలా చేస్తుంది. ముక్కు, కళ్ల నుంచి స్రావాలను పుట్టిస్తుంది. అలసట, వాపు, శరీర వృద్ధిని తగ్గిస్తుంది. చెమటను శరీరంలోని కఫాన్ని తగ్గిస్తుంది. అధికంగా తీసుకుంటే వాపు, మంట, పోటును కలిగిస్తుంది. శుక్రహరం, దౌర్బల్యం. శరీర కాంతి తగ్గుతుంది. అందుకే కారం మితంగా వాడాలంటారు. చేదు ప్రధానంగా షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. ఇది మనసు, నాలుకలకు అయిష్టతను కలిగించినప్పటికీ శరీరానికి మేలు చేస్తుంది. నాలుకకు రుచిని పుట్టిస్తుంది. కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. చర్మవ్యాధులను నివారిస్తుంది. గ్రంథుల స్రావాలను పెంచుతుంది.

# వేర్వేరు ప్రాంతాల్లో ఉగాది

## ద్రావిడుల నుంచి మారాఠీలకు రాక
## మహారాష్ట్రలో గుడిపాడ్వ - తమిళనాట పుత్తాండు

**హైదరాబాద్,ఏప్రిల్8:** ఉగాది పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతోను, సిక్కులు 'వైశాఖీ' గానూ, బెంగాలీలు 'పొయ్‌లా బైశాఖ్' గానూ జరుపుకు ంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును. ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది. ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూల ంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు. ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది. రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాది పర్వదినం. ఇక పోతే కాలానుగుణంగా పరిశీలిస్తే వసంత ఆగమనానికి, కొత్త చివుళ్లకు సంకేతంగా చెప్పుకోవాలి. ఉగాది నుంచే వసంతోత్సవాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అంతేగాక ప్రకృతికి సంబంధం కూడా దాగి ఉంటుంది. మన సంప్రదాయం, పండగల వెనుక పరమార్థం తప్పకుండా ఉంటుంది. అంతే గాకుండా ప్రతి పం డగ వెనకా ఓ సామాజిక చైతన్యం కూడా కనిపిస్తుంది. ఉగాది పండగ ఉత్సాహ, ఉల్లాస భరిత వాతావ రణంలో జరుపుకునే చేదుతీపిల కలయిక. కొత్తచిగుర్లు వేస్తున్న తరుణమిది. వసంతాన్ని స్వాగతిస్తూ సర్వత్రా ఆనందమయ సుఖజీవనాన్ని కలిసి కట్టుగా గడపాలన్నది ఉగాది లక్ష్యం. సంవత్స రానికి ఆరు ఋతువులుగా కాలమానాన్ని వెల్లడిస్తోంది.. నాటి ఋషు లు కాలమానాన్ని తొమ్మిది విధాలుగా విభజించారు. ప్రస్తుతం అయిదు కాలమానాలే ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో చాంద్ర మాన, సూర్య మానాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. సూర్య, చంద్రుల సంచారాన్ని బట్టి ఈ మానాలు ఏర్పడ్డాయి. కాలక్రమంలో యుగాది అనే మాట ఉగాదిగా ప్రాచుర్యం పొందింది. 'ఉగం' అంటే నక్షత్ర సంచారం. అది మొదటి నక్షత్రమైన అశ్వినితో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణోత్తర పురాణాన్ని అనుసరించి... భూమధ్య రేఖ పైనుంచి చైత్ర శుక్ర పాడ్యమి అశ్వని నక్షత్రంలో సూర్యుడు ఉదయించాడు. అదే యుగా రంభం అని వేద, పురాణాలు చెప్పాయి. చాంద్రమానాన్ని అనుసరించేవారు తెలుగువారు, కన్నడిగులు, మహారాష్ట్ర వాసులు, మరికొన్ని ప్రాంతాలవారు ఈ రోజును ఉగాది సంవత్సరాదిగా పండుగ జరుపు కొంటున్నారు. ఆ రోజునే వసంత ఋతువు ప్రారంభం కావడం సంవత్సరాదికి మరో విశేషం. కొత్త సంవత్సరం ఆరంభ మైనప్పుడు... దాన్ని ఎలా పాటించాలో కూడా ఆనాడే ఋషులు నిర్ణయించారు. విధి విధానాలను స్పష్టంగా చెప్పారు. ఆ ప్రకారం... ప్రాతఃకాలంలో తైలాభ్యంగన స్నానం చెయ్యాలి. దైవాన్ని ఆరాధించే సమయంలో నూతన పంచాంగాన్ని పూజించాలి. ఉగాది పచ్చడి నివేదించాలి. ఆయుర్వేద పరంగా ఇది గొప్ప ఔషధం. దీని వల్ల ఏడాది కాలం వాత, పిత్త, కఫ దోషాలు దరి చేరవని ఆయుర్వేదం చెబుతోంది. ఇంట్లో కానీ, దేవాలయాలలో కానీ పంచాగ శ్రవణం చేయాలి. మిగిలిన పండగలకన్నా ఉగాది ఎంతో ప్రత్యేకమైంది. సాధారణంగా పర్వదినాలన్నీ ఏదో ఒక దేవత లేదా దేవుడి పూజలకి సంబంధించి ఉంటాయి. ఉగాది ఇందుకు పూర్తి భిన్నంగాఉంటుంది. ఉగాది మనిషి జీవనంలో కీలకంగా, మూలకంగా ఆవిర్భవించింది. అంతేకాదు ఈ పర్వదినం పునరుజ్జీవనానికి సంకేతం. అప్పటివరకు మోడుబారిన చెట్లు, తీగెలు ఉగాది రాకతో మళ్లీ చిగురించి పూలు, కాయలతో కళకళలాడినట్లు కష్టనష్టాలతో కుంగిపోతున్న మనిషి జీవితం ధైర్యంతో, ఆశతో ముందుకుసాగాలనే సందేశాన్ని అందిస్తుంది. సంవత్సరం తొలిరోజున ప్రతివ్యక్తీ శుభమే కలగాలని కోరుకుంటూ నిష్కల్మష హృదయంతో, ఆనంద పరవశ భావంతో ఉండటం సహజం. అలాంటి సంతోషవేళ తీసుకునే నిర్ణయం కూడా మంచి నిర్ణయమే అవుతుంది. షడ్రుచులు, పంచాంగ శ్రవణం, తీపివంటకాలు ఇవన్నీ కూడా మన బాధలను మరచి జీవితాన్ని కొత్తగా ఆరంభించ డానికి కొత్తగా ఆలోచించడానికి దోహదపడే చర్యలుగా గుర్తించాలి. ఈ సద్భావన ఉద్భవానికి పంచాంగ శ్రవణం దోహదం చేస్తుంది. కొత్త సంవత్సరం అంటే మనమంతా ఇక కొత్తగా ముందుకు సాగాలని అనుకోవడం. అలా ప్లవనామ సంవత్సరం అందరికీ శుభఫలితాలు ఇవ్వాలని కోరుకుందాం. మార్పు కోరుకునే సందర్భంలో అంతా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని కోరుకోవడం సహజం. ఉగాది అనగానే ముందుగా స్ఫురణకు వచ్చేది పంచాంగ శ్రవణం. పండగ రోజు సాయంత్రం దేవాలయాల్లో జరిగే పురాణ శ్రవణం వినడం వల్ల కూడా సామాజిక సమభావన స్ఫూర్తి కలుగుతుంది. భారతీయ పండగల పరమార్థమే వేరు. కాలమానం ప్రకారం, ప్రకృతికి దగ్గరగా పండగల పరమార్థం ఉంటుంది.

# ఉగాది రోజు ఆదిత్యహృదయ పఠనం

**శ్రీశైలం,ఏప్రిల్8:** ఉగాదినాడు నూతన సంవత్సర ఆరంభాన్ని చక్కని శుభ భావనతో, కాలస్వరూపుడైన భగవంతుడి ఆరాధనతో పవిత్రంగా ఆచరించడం భారతీయుల సంప్ర దాయం. వివిధ వ్యాధులు దాడి చేస్తున్న క్రమంలో ఉగాది రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని ఆర్యోక్తి. ఇది మనిషిలో శక్తికి కారణమవుతుందన్నారు. సూర్యోదయంతో మన ఉగాది ప్రారంభం రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని పెద్దల ఉవాచ. ఉత్సాహం, ఆశాభావం, దేశహిత కాంక్షతో నూతన వత్సర శుభకృత్ నామాన్ని స్వాగతిద్దాం. సమస్త ప్రాణికోటికి జీవన శక్తిని, ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం సూర్యనారాయ ణుడు. ఆయనకు రవి, భాస్కరుడు, దినమణి, దివాకరుడు, ఆదిత్యుడు ఇలా అనేక పేర్లు ఉన్నాయి. అవన్నీ సూర్యుడి ప్రాభవాన్ని తెలియజేస్తాయి. సూర్య మహిమను 31 శ్లోకాల్లో 'ఆదిత్య హృదయం' పేరిట వాల్మీకి మనకు అందజేశారు. ఇది రామాయణం 'యుద్ధ కాండ'లో ఉంది. రామరావణ యుద్ధాన్ని ఆకాశం నుంచి దేవతలు, మహర్షులు, గంధ ర్వులు ఉత్కంఠగా చూస్తుంటారు. వారిలో అగస్త్య మహర్షి ఉంటాడు. తపోశక్తితో పరమే శ్వరుడి అనుగ్రహం పొందిన రావణుణ్ని సంహరించడం ఎలా అని ఆలోచిస్తూ రాముడి వద్దకు వెళతాడు. వెళ్ళి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించడంతో, దాన్ని రాముడు పఠించి యుద్ధంలో విజయం సాధిస్తాడు. శాస్త్ర విధిని అనుసరించి ముందురోజే శుభ్రం చేసుకున్న గృహాన్ని మామిడి తోరణాలు, రంగవల్లులు, పసుపు గుమ్మాలతో అలంకరి ంచడం సంప్రదాయం. బ్రాహ్మీ ముహూర్తంలో అభ్యంగన స్నానం చేసి గణపతిని, ఇష్టదే వతను పూజించాలి. వాణీ హిరణ్యగర్భు థ(సరస్వతి, బ్రహ్మ)లు, లక్ష్మీ నారాయణులు, ఉమా మహేశ్వరులతో పాటు దిక్పాల కులను, నవగ్రహాలను యథాశక్తి అర్చించాలి. ఇక తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు- అనే అయిదు అంగాలను జ్యోతిషశాస్త్ర రీత్యా గణించిన గ్రంథమే 'పంచాంగం'. సంవత్సర ఆరంభంలో గ్రహ, నక్షత్ర, వారాదులు అనుసరించి కాలగమనాన్ని తెలుసుకోవడమే పంచాంగ శ్రవణం.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ ముధోల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు




**ముధోల్.ఏప్రిల్.8.**
సోమవారం ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది పండుగను సందడి సందడిగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషంగా ఉగాది పచ్చడి తయారిలో పాలుపంచుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడి అందరికీ పంచి షడ్రుచులను ఆస్వాదించారు. ఉగాది పర్వదిన విశిష్టతను తెలియజేస్తూ...
ప్రతి సంవత్సరం మొదటి రోజును 'ఉగాది' అంటారు. దీనినే గుడి పాడ్వ అని యుగ ఆరంబాది అని తెలుగు సంవత్సరాది అని పిలుస్తుంటారు. ఉగాది అనే పదాన్ని రెండుగా విభజించవచ్చు. అది ఉగా అంటే నక్షత్రాల గమనమని, ఆది అంటే ప్రారంభమని అర్థం. ఈరోజున చేసే పచ్చడి షడ్రుచులు కలయిక అవి తీపి, పులుపు, ఉప్పు, చేదు, వగరు మరియు కారం ల కలయిక అని తెలిపారు. మన జీవితం లో సుఖ – దుఃఖాలు, ఆటు – పోటులు ఒక దాని తర్వాత ఒకటి వస్తాయని వాటిని తట్టుకుని నిలబడాలని అదే జీవితమని సూచించారు. నూతన సంవత్సరం అందరికీ మంచి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## శాస్త్రోక్తంగా శ్రీకనకదుర్గ అమ్మవారి పొంగళ్ళజాతర

### -ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్



**బూర్గంపహాడ్: ఏప్రిల్, 08** బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి దేవాలయంలో 4వ పొంగళ్ళ జాతర మహోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు జరిగే ఈ పొంగళ్ళ జాతర మహోత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇతి బాధలు, ఎటువంటి వ్యాధి బాధలు పడకుండా పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి పొంగళ్ళు సమర్పిస్తారు. ఈ పొంగళ్ళ మహోత్సవంలో ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారికి పొంగళ్ళు సమర్పిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా మంచినీటి సదుపాయం వంటి మౌళిక సదుపాయాలను సమకూర్చారు. ఈ నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కమిటీ సభ్యులు మేళతాళాలు, మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణంలోకి రాగానే ఆలయ ప్రధాన అర్చకులు వెల్ది – శివసాయికుమార్ శర్మ వరివట్టం కట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోత్రనామార్చన చేసి అమ్మవారి తీర్థప్రసాద వితరణ గావించారు. అనంతరం శ్రీకనకదుర్గమ్మ చిత్రపటాన్ని కమిటీసభ్యుల చేతులమీదుగా బహూకరించారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు బాధ్యత నిర్వహించేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. అనంతరం ఆయన చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షుడు అజ్మీరా రాంజీనాయక్, అధ్యక్షుడు పప్పు కుమారస్వామి, ఉపాధ్యక్షుడు సిలివేరు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సిలివేరు వీరాంజనేయులు, సహాయ కార్యదర్శి నాగులంచ రమేష్, కార్యవర్గ సభ్యులు భూక్య రమేష్, కర్రి జగన్నాధరావు, పాలిన రమేష్, కానూరి మోహన్రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



**బూర్గంపహాడ్: ఏప్రిల్, 08**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం , సారపాక లోని సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఉదయం నుండి ఆంజనేయస్వామికి అభిషేకము ,వస్త్రాలంకరణ, అష్టోత్రము, ఆకు పూజ, హనుమాన్ చాలీసా , వంటి ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయం చిన్నదైనా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రంగా విలసిల్లుతుందని ఈ ఆలయ కేంద్రముగా ప్రతి మంగళవారం హనుమాన్ చాలీసా, ప్రతినెల అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం, ప్రతి పండగ పర్వదినాల్లో ఆ పండగకు సంబంధించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఈ కార్యక్రమాలన్నీ దాతల సహాయ సహకారయాలతో నిర్వహించడం జరుగుతుందని వారందరికీ ఆ ఆంజనేయస్వామి కరుణాకటాక్షాల లో ఉండాలని కోరుకుంటున్నామన్నారు ,ఈ కార్యక్రమంలో సాకేతపురి హనుమాన్ చాలీసా భక్త బృందం, సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి తలెత్తవద్దు.. ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి

### ఆర్డబ్ల్యూఎస్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా



**అశ్వాపురం: ఏప్రిల్, 08** వేసవిలో తాగునీటికీ ప్రజలు ఇబ్బంది పడొద్దు అని పల్లెలు పట్టణాల్లో నీటి సరఫరాకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తో కలిసి అశ్వాపురం మండలం, కుమ్మరిగూడెం మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ సందర్శించారు. గోదావరి నీటిని నిల్వను పరిశీలించారు. ఇంటెక్ వెల్ నుంచి ఎంత నీటి సరఫరా జరుగుతుంది, మోటార్ల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన సోలార్ పంపు సమస్య తలెత్తినట్లయితే నీటి సరఫరా అంతరాయం కలుగుతుందని ముందస్తుగా కరెంటు మోటార్ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తో కలసి మిషన్ భగీరథ, మున్సిపల్, నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు జిల్లాలో ఉన్న నీటి లభ్యత, నీటి సరఫరా, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరా పై అధికారులు పక్కా ప్రణాళికలతో సిద్ధం కావాలన్నారు. రహదారి మార్గం లేని హ్యాబిటేషన్లలో డబ్బాల ద్వారా నీటి సరఫరా చేయు నూతన విధానాన్ని ప్రవేశ పెట్టిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ను అభినందించారు.జిల్లాలో తాగునీటిపై తీసుకున్న ప్రణాళిక మరియు కార్యచరణ అభినందనీయం అని తెలిపారు. వేసవిలో తాగునీటికి డిమాండ్ పెరుగుతుందని సప్లై తగ్గుతుందని దానికి అనుగుణంగా ఖచ్చితమైన ప్రణాళికల ద్వారా నీటి ఎద్దడి కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్యలు తలెత్తినప్పుడు సత్వరంగా స్పందించి శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మండల మరియు పంచాయతీ పరిధిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. హ్యాండ్, పంపులు, బోర్లు పైప్లైన్ మరమ్మత్తులు సత్వరం పూర్తి చేయాలని తెలిపారు. తాగునీటి సరఫరా పై వస్తున్న వ్యతిరేక వార్తలపై వెంటనే స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లా అధికారులతో తాగునీరు మరియు ఎస్డిఎఫ్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లాలోని అన్ని మండలాలు, పంచాయతీలో ఎస్డిఎఫ్ పనుల పురోగతిపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, మిషన్ భగీరథ ఈ ఎన్ సి కృపాకర్ రెడ్డి, మిషన్ భగీరథ సీఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఎస్సీ సదాశివకుమార్, డిఆర్డిఓ విద్యాచందన, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, జడ్పీ సీఈవో ప్రసూన రాణి, భూగర్భ జల శాఖ అధికారి బాలు, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, మిషన్ భగీరథ డీఈలు, ఏ ఈ లు, పబ్లిక్ హెల్త్, డిఈలు ఏ ఈ లు, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీ ఓలు,మరియుఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు ఏప్రిల్,08:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్ రావు, జూలూరుపాడు మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా వారికి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి వారికి శాలువాలు, బొకే లతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుద్దుకూరి మధు, దుద్దుకూరి నరసింహారావు,వేల్పుల నరసింహారావు, నరిమినేని పుల్లారావు, లేళ్ల గోపాల్ రెడ్డి, పోతురాజు నాగరాజు, మాడుగుల నాగరాజు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుంది -తాండ్ర ప్రభాకర్



**ములకలపల్లి ఏప్రిల్ 8,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని అధిక స్థానాలు కైవాసం చేసుకుంటుందనీ 2024లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అనీ ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ జన జాతరలో రాహుల్ గాంధీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనిఆయన అన్నారు. దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ పాలనలో అందరికీ న్యాయం జరుగుతుందనిఆయన అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా పతనమైందని బిజెపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకె పోటీ ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తుండని ఆయన పాలనలో అధిక పార్లమెంట్ స్థానాలను కైవాసం చేసుకుంటుందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ అవుతారనిములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ అన్నారు.

## మరో మారు భట్టి పై రాహుల్ ప్రసంశలు....

**తుక్కు గూడ :** తుక్కు గూడ జన జాతర సభ అనంతరం హోటల్ లో ముఖ్య నాయకులతో సమావేశం....ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్న ఆర్థిక విధానాలు బేష్ అంటూ కితాబు....భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను గుర్తు చేసి మీరు యాత్ర లో చూచిన అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేయండి అన్న రాహుల్...రాష్ట్ర అభివృద్ధిలో ఆర్థిక,విద్యుత్ శాకలే అత్యంత కీలకం అందుకే ఆ బాధ్యత భట్టి విక్రమార్క కు అధిష్టానం అప్పగించింది అని రాహుల్ పునర్ధాఘటాం విషయ పరిజ్ఞానం,అవగాహన లో భట్టన్నకు తిరుగులేదు అన్న సీఎం రేవంత్...ఇలాగే మీరు ఇద్దరు సమన్వయం తో ముందుకు సాగాలని అలాగే ఎక్కువ సీట్లు గెలవాలని సూచన...

## తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన.. గ్యాంగ్ స్టార్ నయీమ్..ఎన్కౌంటర్...కేసు మరలా రీ ఓపెన్ అవుతుందా?...నయీం అక్రమ సొమ్మంతా ఎవరి చేతికి వెళ్లింది..? ఆస్తులన్నీ ఏమయ్యాయి..?

అప్పుడెప్పుడో 2016లో ఎన్‌కౌంటర్ అయిన నయీం పేరు.. ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో రీసౌండ్ ఇస్తోంది.నయీం కేసును రీఓపెన్ చేయాలంటూ నేతలు డిమాండ్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.అసలు సడెన్‌గా తెలంగాణ పాలిటిక్స్‌లోకి నయీం పేరు ఎందుకొచ్చింది..?బీజేపీతో పాటు అధికార కాంగ్రెస్ కూడా నయీం కేసు రీ-ఓపెన్‌కి పట్టుబట్టడానికి కారణాలేంటి..?అసలింతకీ నయీం డైరీలో ఏముంది..?40కి పైగా హత్యలు, బెదిరింపు కేసులతో పాటు లెక్కలేనన్ని సెటిల్మెంట్లు, వందల కోట్ల ఆస్తులు. తెలుగు రాష్ట్రాల్లో మోస్ట్ వాటెండ్ క్రిమినల్‌గా మారి, 2016లో ఎన్‌కౌంటర్ అయిన నయీంకు సంబంధించిన కేసు ప్రస్తుతం తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ పెంచుతోంది. నయీం కేసును రీఓపెన్ చేయాలంటూ వివిధ పార్టీల నేతలు పట్టుబట్టటం చర్చనీయాంశంగా మారింది.ఇక ఎన్‌కౌంటర్ తర్వాత నయీం డైరీలో ఏం దొరికిందన్న ఆంశంపై పట్టుబడుతున్నారు నేతలు. అయితే అప్పట్లో నయీంకి కేవలం ఒక్క హైదరాబాద్‌లోనే 20 ఇళ్ళు ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. నయీం వాటిని డెన్లుగా వాడుకుని భూదందాలు, సెటిల్‌మెంట్లు చేసినట్లు సిట్ తెలిపింది. నయీంకు హైదరాబాద్‌లోనే కాదు, గోవా, బెంగళూరు వంటి ప్రాంతాల్లో కూడా ఇళ్లు ఉన్నాయని అధికారులు గుర్తించారు. 1993 నుంచి 2016 వరకు నయీం నేరాలు చేయడంలో రెచ్చిపోయాడని, వందల కొద్ది సెటిమెంట్లు, భూదందాలు, హత్యలకు పాల్పడినట్లు తేల్చారు. బ్యాంకుల్లో కాకుండా డబ్బును తన దగ్గరే పెట్టుకునేవాడని, కొందరు ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు నయీంతో చేతులు కలిపారన్న వాదనలూ ఉన్నాయి.అయితే ఇప్పుడు ఇవే విషయాలు గుర్తు చేస్తున్నారు వివిధ పార్టీల నేతలు. గత ప్రభుత్వం నయీం కేసును నీరుగార్చిందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. అసలు నయీం అక్రమ సొమ్మంతా ఎవరి చేతికి వెళ్లింది..? భూదందాలతో వెనకేసుకున్న ఆస్తులన్నీ ఏమయ్యాయి..? నయీంతో చేతులు కలిసిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఎవరు..? ఇలాంటి విషయాలన్ని బయటకు తెలియాలి. నిందితులను పట్టుకోవాలంటూ పట్టుబడుతున్నారు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీ నేతలు.ఇటు నయీం కేసుపై సంచలన వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్. నయీం ఆస్తులు చాలా వరకు బీఆర్ఎస్ ముఖ్య నేతల చేతుల్లోనే ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. నయీం ఆస్తులను కొందరు నేతలు నొక్కేశారని గతంలో ఆరోపించిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక కేసును ఎందుకు రీఓపెన్ చెయ్యట్లేదంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న అధికార పార్టీ నేత వీహెచ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. నయీం కేసును బీఆర్ఎస్ ప్రభుత్వం నీరుగార్చిందని ఆరోపించారు. ఇప్పుడు కేసును మళ్లీ రీఓపెన్ చేసి ఎవరి పాత్ర ఏంటనేది తేల్చాలన్నారు వీహెచ్.

## పండుగలు భారతీయ సంస్కృతికి ప్రతీకలు



**బైంసా.ఎప్రిల్.8.** శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి, బైంసా పాఠశాలలో ముందస్తుగా తెలుగువారి నూతన సంవత్సరం (క్రోధి నామ సంవత్సరం) ఉగాది ఉత్సవాన్ని పురస్కరించుకుని ఉగాది పచ్చడి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానాచార్యులు శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ... పండుగలు భారతీయ సంస్కృతిలో భాగమని,సంస్కృతి సాంప్రదాయాలు భారతదేశం పుట్టినిల్లని, ఈ వారసత్వ సంపదను భావితరాలకు అందించాలని కోరారు. ఆంగ్ల మాధ్యమమైన సంస్కృతి భారతీయం కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. షట్రరుచులు ప్రాముఖ్యతను వివరించారు .ఈ కార్యక్రమంలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయమునకు హుండీ వితరణ



**బూర్గంపాడు: ఏప్రిల్, 08**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం సారపాక లోని సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయమునకు 5000 రూపాయల విలువైన వస్తువులు హుండీ, అన్నదానం చేయుటకు అవసరమైన కొన్ని వంట సామాన్లను గోవిందరెడ్డి మమత దంపతుల కుమార్తె సోము సంజనా రెడ్డి ఆలయ కమిటీ వారికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఆలయమునకు హుండీ అవసరమని చెప్పిన వెంటనే స్పందించి 5000 రూపాయలు విలువైన వస్తువులను ఇచ్చిన గోవిందరెడ్డి మమత దంపతుల కుమార్తె సోమ సంజన రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి వారి కుటుంబ సభ్యులందరికీ ఆ ఆంజనేయస్వామి స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆ ఆంజనేయస్వామిని వేడుకున్నారు.

# పండగలతో కొత్త ఉత్సాహం

## నిత్యనూతనత్వంతో సాగేలా దోహదం

**యాదాద్రిఏప్రిల్8:** మనిషిని ఎప్పటికప్పుడు కొత్తశక్తితో ముందుకు తీసుకుని వెళ్లగల చోదకం పండగలదే. కాలానికి ఎటువంటి గాయాలనైనా మాన్పగలిగే శక్తి ఉంది. అందుకే కాలం గడిచిన కొద్దీ పాత జ్ఞపకాలు పోయి కొత్త ఉత్సాహం నిండుతుంది. ఇలాంటి వాటి కోసమే పండగలు ఉన్నాయి. ఒక్కో అవసరానికి అనుగుణంగా ఒక్కో పండగ ఉంటుంది. ఉగాది కూడా ఇందులో భాగంగానే చూడాలి. కొత్తగా సాగుదామన్న ఆలోచనతో లేదా ఉత్సాహంతో ఉగాది మనకు శక్తిని ఇస్తుంది. పండగలకు లేదా కాలనికి అంత శక్తి ఉంది. ఉగాది కూడా అందులో భాగంగానే భావించాలి. షడ్రుచుల పచ్చడి, భక్ష్యం, పులిహోర ఇలా విభిన్న రుచులతో పండగ చేసుకుంటాం. కొద్ది రోజులు... సంవత్సరాలు... కొన్నిసార్లు జీవితకాలంలో ఆ గాయం మానకపోవచ్చు! ప్రతి ఒక్కరూ ఎవరికి వారుగా జీవించడంతో పాటు- వ్యక్తిగత అవసరాలు, అభిప్రాయాలు భిన్నంగా ఉండటం, ఒక్కొక్కరు ప్రపంచాన్ని చూసే దృక్పథం ఒక్కోలా ఉండటం సంభవిస్తుంటాయి. భారతీయ సంప్రదాయంలో పండలకు విశిష్ట స్థానం ఉంది. మనుషుల భావావేశాలకు సంబంధించిన విషయాల్లో గాయం, బాధ, దుఃఖాల నివారణ వారి జ్ఞాపకాలను బట్టి ఉంటుంది. నిజానికి కాలం పాత్ర ఇక్కడ పెద్దగా లేదనే అనిపిస్తుంది. వ్యక్తి ఆ బాధ నుంచి బయటపడాలి అనుకొని కూడా తగినంత దృష్టి పెట్టకపోతే, కాలం ఏమీ చేయలేదు. ఆలోచనల వల్ల, మానసిక స్థైర్యం వల్ల అన్నీ సాధ్యపడతాయి. ఇంద్రియాలు ఎంత త్వరగా కొత్త ఆలోచనల్ని గ్రహిస్తాయో, అంత త్వరగా పాత జ్ఞాపకాలు కనుమరుగవుతాయి. సంకల్పబలమే విజయానికి కారణమవుతుంది. క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనే టప్పుడు, మనిషిలో నిరాశ చోటు చేసుకుంటూ ఉంటుంది. అటువంటప్పుడు, అసలు ఆ స్థితిని ఎదుర్కోగలమా అనే భయం, ఆందోళన కలుగుతాయి. పరిస్థితి ఎటువంటిదైనా, అది మనిషి ఎదుర్కోలేనంత పెద్దదేమీ కాదు. ఒక్కోసారి, కదలకుండా స్థిరంగా ఉండిపోయినట్లు కాలం భ్రాంతి కలిగిస్తుంది. అది కదిలి వెళ్లిన ప్రతిక్షణం, విజయం దిశగా పయనించే అవకాశాన్ని మనిషికి కల్పిస్తుంది. అవగాహనతో సమస్యను పరిష్కరించు కోవాలనే సంకల్పం అతడిలో దృఢంగా ఉంటే చాలు. అప్పుడు ఎంత జటిల సమస్యనైనా సులువుగా ఎదుర్కోగలిగే శక్తి మనిషికి ఏర్పడుతుంది! కొత్త జీవితాన్ని లేదా కొత్తగా వసంత వేళ నూతన ఆవిష్కరణలకు ఉగాదిని వేదికగా చేసుకుంటాం. ప్రకృతిలోని ప్రతి చర్యా కొన్ని సూత్రాలకు లోబడి ఉంటుంది. స్థిరపడటానికి కొంత సమయమూ అవసరమవుతుంది. ఎటువంటి సంఘర్షణైనా సద్దుమణగడానికి సమయం కావాలి. పాతగాయం మానడానికి కొంత సమయం పడుతుంది. గాయాల బాధలను అధిగమించి మనోధైర్యంతో సాగడానికి పండగలు, పూజలు, తిథి,వార,నక్షత్రాలు ఎంతగానో దోహద పడతాయి. మనలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. బాధల నుంచి బయటపడటానికి, మనిషికి తగిలిన గాయం మానడానికి ఎంతకాలం పడుతుందో ఎవరూ చెప్పలేరు. ప్రశాంతత లోపించినప్పుడు, సంతోషం దూరమైనప్పుడు మనిషి బాధపడటం సహజమే. తిరిగి ప్రశాంతత ఏర్పడి సంతోషం కలిగినప్పుడే మానసిక ఉల్లాసం ఉంటుంది. అందుకోసం పండగలు మనకు బాగా తోడ్పడతాయి. దీనికి మానసిక అనుభవాలు, దైవశక్తి ఎంతగానో తోడ్పడతాయి. ఓ మనిషి జీవితకాలంలోని కొన్ని జ్ఞాపకాల కూర్పు. కొత్త జ్ఞాపకాలు పాతవాటిని వెనక్కి తోస్తుంటాయి. అప్పుడు చూస్తే, ఆ పాతజ్ఞాపకాలు మరో కోణంలో తక్కువ తీవ్రతతో కనపడతాయి. కొత్త అనుభవాల ప్రభావం ఆ గాయం మాన్పే పక్రియను వేగవంతం చేస్తుంది. అయినా కాలం గాయాన్ని మాన్పుతుందని చెప్పు కోవడానికి పండగలతో ఆనందాన్ని ఆస్వాదిస్తాం. అవన్నీ కూడా పండగలు, ఆచారాలు, పూజలతో కలుగుతుంది. అందుకే ఏ మతంలో లేనన్ని పండగలు ఆచారాలు హిందూ

# శివాలయంలో ప్రత్యేక పూజ






**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 8** //భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రతి సోమవారం పురస్కరించుకొని మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం అభిషేకాలు,పంచామృతాలతో శివలింగానికి అభిషేకం, గోత్రనామార్చిన కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆలయంలో నిర్వహించారు. విశేష పూజలను ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో స్వామి వారిని అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి ధూప సేవ నాగ హారతి కార్యక్రమాలు అనంతరం, దంపతులు బాణావత్ ఆదినారాయణ, ఉపేంద్ర కుటుంబ సభ్యులుమహా అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. స్వామివారి సేవలో మేనేజర్ పివి రమణ దేవస్థాన సిబ్బంది అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే మన లక్ష్యం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**జూలూరుపాడు ఏప్రిల్,08:** మంత్రి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే, తెల్ల వెంకటరావు జూలూరుపాడు మండలంలో సోమవారం పర్యటించారు ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి శాలువాలు బొకేలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి, లీల వెంకటరెడ్డి స్వగృహంలో ముఖ్య కార్యకర్తలతో, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎలక్షన్లో రాందాస్ నాయక్ ను ఎంతో కష్టపడి పట్టుదలతో గెలిపించిన నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీలలో ఐదు పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేయడం జరిగిందన్నారు. మీరందరూ నన్ను గుండెల్లో పెట్టుకొని చూసుకుని ఇంతవాణ్ణి చేసిన మీరుణం తీర్చుకోలేను అన్నారు. ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యంత మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే మన లక్ష్యమని అన్నారు. ఖమ్మం స్థానంలో అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపుకు కృషి చేసి అత్యంత మెజారిటీతో గెలిపించడమే మన లక్ష్యం అని అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ను ఓడించినట్లే, కేంద్రంలో బిజెపిని ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చిన కేసీఆర్ రైతుల వద్దకు వెళ్లి అభివృద్ధి గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, ఎంపిటిసి మధు, పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై చంద్ర శేఖర్



**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 8** //ఉగాది తెలుగు వారి తొలి పండుగని షడ్రుచుల సంగమమే జీవితమని తెలిపే పండుగ అని అన్నారు. ఒకటి మధురం, రెండు పులుపు, మూడు లవణము, నాలుగు కారం, ఐదు చేదు, ఆరు వగరు ఈ షడ్రుచులు కలిసిందే మన జీవితమని తెలిపారు. ఈ ఉగాది అందరి జీవితాల్లో ఆనందాలు చిగురించాలని, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు. సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం (క్రోధినామ సంవత్సరం) సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ. క్రోధినామ సంవత్సర ఉగాది అంటే కొత్త ఆశలకు, కలలకు, కృషికి నాంది పలికే శుభదినం ఉగాది. ఈ సంవత్సరం ప్రజల జీవితంలో శ్రేయస్సు, సంతోషం నింపాలని కోరుకుందాం. క్రోధినామ సంవత్సరం మనలోని కోపాన్ని, ద్వేషాన్ని జయించి, ప్రేమ, సహనంతో ముందుకు సాగాలని స్ఫూర్తినిస్తుంది. పండుగలకు పున్నమి వలె, మన జీవితాలకు ఉగాది ఒక మధురమైన ప్రారంభం. ఈ సంవత్సరం మీకు మంచి పంటలు, మంచి ఆరోగ్యం, శుభం కలగాలి. భూతకాలం భారం వదిలి, భవిష్యత్తు ఆశతో ముందుకు సాగడానికి ఉగాది ఒక అవకాశం. ఈ సంవత్సరం మీకు కొత్త దిశానిర్దేశం చూపించాలని కోరుకుందాం. ఉగాది పండుగ మనల్ని మనం పునరుద్ధరించుకోవడానికి, మన జీవితాలను మెరుగు పరచుకోవడానికి ఒక అవకాశం. క్రోధినామ సంవత్సరం మనకు ధైర్యం, ఓర్పు, పట్టుదల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. ఈ సంవత్సరం మీకు ఈ లక్షణాలతో జీవితంలో విజయం సాధించాలని కోరుకుంటున్నాం. ఉగాది పండుగ సందర్భంగా, మీ కుటుంబం, స్నేహితులతో కలిసి ఆనందంగా గడపాలని కోరుకుంటూ. మండల ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం







**ఏప్రిల్ రంగారెడ్డి జిల్లా న్యూస్**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రంగారెడ్డి జిల్లామన ఆరోగ్యం, మన హక్కుజిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భం గా సరూర్నగర్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ లో అవగాహన సదస్సు ను ఏర్పాటుచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి %ణ%. ఇందిరా గారు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా మాట్లాడుతూ" ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఆరోగ్య స్థాయిని మెరుగుపరచడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ప్రతి మనిషికి సరసమైన ధరలో మంచి ఆరోగ్య సౌకర్యాలు లభిస్తాయనే ఆలోచన. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు అనేక భయంకరమైన వ్యాధులకు గురవుతున్నారు. అందువల్ల, వ్యాధుల నివారణ మరియు సరైన ఏర్పాటు వంటి అంశాలపై చర్చలు మరియు అవగాహన కూడా ఆరోగ్య దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యంగా చేర్చబడ్డాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, శారీరకంగా, మానసికంగా మరియు సామాజికంగా ఆరోగ్యంగా ఉండటం మానవ ఆరోగ్యానికి నిర్వచనం" అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు గారు మాట్లాడుతూ "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కోసం ప్రతి సంవత్సరం ఒక థీమ్ సెట్ చేయబడింది. ఈ అంశంలో ప్రత్యేక ఆరోగ్య సమస్య ఉంది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యకలాపాలు ఎంచుకున్న అంశం చుట్టూ తిరుగుతాయి. సాధారణంగా, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను సూచించడానికి కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ప్రజలు తమ అనారోగ్య జీవనశైలిని మార్చుకోవాలని మరియు ఆరోగ్యకరమైన ఆహారం మరియు వ్యాయామంతో కూడిన ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎంచుకోవాలని ప్రోత్సహిస్తారు. ప్రపంచ ఆరోగ్య సభ ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కోసం ఒక నిర్దిష్ట థీమ్‌ను సెట్ చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున ఆ సంవత్సరం కవర్ చేయబడిన నిర్దిష్ట విషయం మరియు సాధారణంగా ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేయడానికి వివిధ కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో భాగంగా, ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలను ఎలా నివారించాలో మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఎలా జీవించాలో అర్థం చేసుకోవడానికి వివిధ కార్యక్రమాలు మరియు కార్యకలాపాలు నిర్వహించబడతాయి" అని అన్నారు ఇట్టి కార్యక్రమం లో హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్స్ కు జడ్జీ గారు మరియు డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అరటి పండ్లు మరియు బిస్కెట్లు పంచి పెట్టారు. ఇట్టి కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ రిహాబిటేషన్ ఆఫీసర్ రమేష్ గారు, రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కు సంబందించిన డాక్టర్లు అరుణ కుమారి, అరుణ, స్వర్ణ కుమారి, పారా లీగల్ వాల్ఇంటర్ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ అనిత, వినోద్, గీత, దామోదర్, ధరణి కుమార్, రాకేష్, అంబికా, అర్చన, శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.

# నేడే ఉగాది పండుగ



**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 8** // ఉగాది పండుగ పర్వదిన%శీ%సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని జానకిపురం గ్రామంలోని శ్రీమాతా పూజా పీఠం బ్రహ్మశ్రీ పోలోజు నవీన్ శాస్త్రి ని ఉగాది పండుగ ప్రత్యేకత, ప్రాముఖ్యత, గురించి వివరణ కోరగా వారు ఇలా తెలియ పరిచారు. పండుగ రోజు ఉదయాన్నే లేచి స్నాన సంధ్యా అనుష్టానములు నిర్వర్తించుకొని. నూతన వస్త్రములు ధరించి పంచాంగ శ్రావణ కార్యక్రమము లో పాల్గొనాలి. మన రాశి,నక్షత్రము, గ్రహ మన జీవన విధానంలో ఏటువంటి పరిస్థితులు ఉన్నాయో పంచాంగ శ్రవణము ద్వారా తెలుసుకొని ఇష్టదేవతల యొక్క ఆరాధన చేసుకొని షడ్రసోపేత తమైనటువంటి ఉగాది పచ్చడి అనే విశిష్టమైనటువంటి ప్రసాదాన్ని స్వీకరించవలెను. ఉగాది పచ్చడిలో, బెల్లము, వేపపువ్వు ,ఉప్పు, చింతపండు కారం, పచ్చి మామిడిముక్కలు, ఈ పదార్థాలను స్వీకరించి ప్రసాదము స్వీకరించాలి. మన సనాతన హైందవ ధర్మం లో ఇటువంటి పండుగలు చాలా ఉన్నాయి. మనము తెలుసుకోవడం మన అదృష్టం సర్వేజనా సుఖినోభవంతు. అని వారు సూచించారు.

# సమాజ సంస్కరణ ఉపాధ్యాయులతోనే సాధ్యం



**జూలూరుపాడు ఏప్రిల్,08:** గాలి, నీరు, సూర్య రష్మి, ప్రకృతి లోని అణువణువు మానవులందరూ సమానం గా పంచుకుంటున్నారు. అలాగే కులమతాలకు అతీతంగా సుఖదుఃఖాలను కూడా సమానంగా పంచుకున్నప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అని జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి ఫాతిమా అన్నారు. రుద్రం పూర్ గ్రామంలో, జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన టీచర్ల ఇఫ్తార్ విందు లో ఆమె మాట్లాడుతూ, మానవులందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, మానవులంతా పరస్పరం సోదరులం అని, ఇక్కడ ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే హెచ్చుతగ్గులు లేవని, ఎవరైతే నైతికంగా ఉన్నతులో వారే గొప్ప వారని అన్నారు. సమాజ సంస్కరణలో కుల మతాలకు అతీతంగా భావి భారత పౌరులను తీర్చిదిద్దే టీచర్ల పాత్ర వెలకట్టలేనిదని, పవిత్ర ఖురాన్ అవతరించిన నెల రంజాన్ మాసం అని ,ప్రతి సంవత్సరం. రంజాన్ ఉపవాసాలు మనిషిని మంచివారిగా మానవతా విలువలు కలిగిన మహోన్నతులు మారే శిక్షణ ఇస్తాయి అన్నారు .ఈ కార్యక్రమంలో టీచర్లు శిరీషా, కృష్ణ కుమారి, ప్రీతి ఫ్లారేన్స్, విజయ లక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, అనితా, సరస్వతి, సల్మా, పర్వీన్ సుల్తానా, నుసురత్, లతీఫా, జేఫీషా, జమాత్ సభ్యులు షాహీన్, పర్వీన్ బాను, షమీంపర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహాద్ నియామకం...




**కరీంనగర్ ప్రతినిధి:- ఏప్రిల్ 08**
యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహాద్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఫహాద్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్ ను బలోపితం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లువారి ప్రెసిడెంట్ బి.వి శ్రీనివాస్బి.వి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి రాష్ట్ర అద్దకుడు శివసేనారెడ్డి కార్యదర్శి రమేష్ బాబు ఇంచార్జ్ ఖలీద్ అహ్మదుల నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అందజేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తన నియమానికి సహకరించిన రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డిసిసి జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ లకు కృతజ్ఞతలు తెలిపారు..

## మన ప్రాంత వాసులు కానీ కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు మన సమస్యలు ఎలా తెలుస్తాయి: రాగిడి లక్ష్మారెడ్డి





**కుత్బుల్లాపూర్ 8,** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అధ్యక్షతన సోమవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 132-జీడిమెట్ల డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎంపీ అభ్యర్థి రావిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, వారి భవిష్యత్తు కోసం అనునిత్యం పాటుపడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అయితే ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టి కుర్చీ కోసం రాజకీయాలు చేసే పార్టీలు కాంగ్రెస్, బిజెపి లు అని అన్నారు. ఇలాంటి పార్టీలను మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ వ్యాపారాలు చేసుకుని బిజెపి, కాంగ్రెస్ నాయకులకు ప్రజల సమస్యలు పట్టవని, పార్టీలకతీతంగా గత 25 ఏళ్లుగా సామాజిక కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్న రాగిడి లక్ష్మారెడ్డి లాంటి నాయకుడు ఎంపీగా ఉంటే సంక్షేమంతో పాటు అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ది రాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నగేష్, కాలే గణేష్, జ్ఞానేశ్వర్, విజయ్ హరీశ్, నదిమ్ రాయ్, రాముడు యాదవ్, మల్లేశం, మహిళ నాయకురాలు అరుణ, ఇంద్రారెడ్డి, పద్మ, కల్పనా, శ్రీదేవి రెడ్డి, విల్లారెడ్డి, జార్జ్, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర (తెలుగు) ఉగాది పర్వదిన శుభకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లిఏప్రిల్ 8,** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నూతన సంవత్సర తెలుగు ఉగాది పర్వదిన శుభకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఉగాది పర్వదినం న ప్రజలు అందరూ సుఖ శాంతుల తో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం భవితల పంచాంగ శ్రవణం వసంత కోయిల గానంతోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది. ఈ నూతన తెలుగు సంవత్సరంలో మీ యొక్క జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ క్రోధి నామ సంవత్సర 2024-25 తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే గాంధీ తెలియచేయడం జరిగినది.

## రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక

### అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే గాంధీ






**శేరిలింగంపల్లి ఏప్రిల్ 8,** కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి,అభినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీ రామ్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా శ్రీ రామ్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శ్రీ రామ్ నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివ కుమార్ , ఉపాధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, వెంకటేశ్వర రావు, కోశాధికారి చంద్ర మౌళి, ప్రధాన కార్యదర్శి టి. వెంకట రమణ, కార్య నిర్వహణ అద్యక్షులు మేడిశెట్టి రాము జాయింట్ సెక్రటరీ నర్సింహరెడ్డి , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి సీనియర్ నాయకులు గొట్టిముక్కుల పద్మారావుతో పట్నం మహేందర్ రెడ్డి భేటీ



**కూకట్ పల్లి ఏప్రిల్ 8,** మాజీ మంత్రి, ప్రస్తుత శాసనమండలి సభ్యులు, పట్నం మహేందర్ రెడ్డి సోమవారం ఉదయం సీనియర్ రాజకీయ నాయకులు గొట్టుముక్కుల పద్మారావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా పద్మారావును ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి గొట్టుముక్కుల పద్మారావు సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, భేటీలో భాగంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలు, జరుగుతున్న పరిణామాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి , సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ , మేకల మైఖేల్ , మహిళా నాయకురాలు దుర్గారాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేరుసోమల గ్రామంలో సుదర్శన యాగం



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 8, :** బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండలంలోని పేరు సోమల గ్రామంలో వెలిసిన కంబగిరి స్వామి దేవాలయంలో ఉగాది పండగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా సుదర్శన యాగం హెూమా లు స్వామివారి భక్తులు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.



## ఓ తండ్రి ఆవేదన



### ఇష్టం లేని పెళ్లి చేసుకుందని కూతురి చావు ఫ్లెక్సీ కొట్టించిన తండ్రి

**సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణంలో చిలువేరి మురళి కూతురు చిలువేరి అనూష ఒక అబ్బాయిని ప్రేమించి ఇంటి నుండి వెళ్ళిపోయి వివాహం చేసుకుంది.కూతురు ఇష్టం లేని పెళ్లి చేసుకుందని చిలువేరి మురళి తన బిడ్డ చనిపోయింది అంటూ ఫ్లెక్సీ కొట్టించి నిరసన తెలిపాడు.

## విపక్షాలను జైల్లో పెట్టడమే మోడీ గ్యారెంటీ

### ఎన్నికల ప్రచారంలో మమతా బెనర్జీ చురకలు

**కోల్‌కతా,ఏప్రిల్8:** ప్రధాని మోదీ చెబుతున్న 'మోదీ కా గ్యారంటీ' అంటే ప్రతిపక్ష నేతలను జైల్లో వేయడమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు విమర్శలు చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె జలపాయిగురిలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మోదీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. సార్వత్రిక ఫలితాలు వెలువడే జూన్ 4లోపే ప్రతిపక్షాలన్నింటినీ బీజేపీ జైల్లో వేయిస్తుందని అన్నారు. 'మోదీ గ్యారెంటీ ఏంటి? జూన్ తర్వాత అందరినీ జైల్లో పెడతారా. ఇదేనా ప్రధాని భాష? జూన్‌లో ఎన్నికలు ముగిశాక ప్రతిపక్షాలను ఎందుకు అరెస్టు చేస్తారు. హిందుస్థాన్‌ని జైలులా మార్చేశారు. ఓ జేబులో ఎన్ఐఏ, మరో జేబులో ఉన్న సీబీఐ, ఈడీ, ఐటీవంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపైకి ఉసిగొల్పు తున్నారు. ఐటీ, ఈడీ సంస్థలు బీజేపీకి నిధులు సేకరించే వ్యవస్థలు. బీజేపీ రాజకీయ లక్ష్యాల కోసం దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోంది. టీఎంసీ కార్యకర్తలను జైల్లో ఉంచారు. ఎన్నికల తరువాత బీజేపీ నేతలను జైల్లో పెడతామని చెబితే ఎలా ఉంటుంది. కానీ అలా మాట్లాడటం ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు' అని దీదీ కామెంట్స్ చేశారు. బెంగాల్‌లో 2019 ఎన్నికల్లో 42 లోక్‌సభ స్థానాలకుగానూ 18 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. తృణమూల్ 22 స్థానాల్లో గెలుపొందింది. అయితే 2021 రాష్ట్ర ఎన్నికలలో తృణమూల్ ఘన విజయం సాధించింది. ఈ మధ్య కాలంలో బెంగాల్ లో సంచలనం సృష్టించిన సందేశ్‌ఖాలీ వివాదం టీఎంసీని ఇరుకున పెట్టింది. ప్రధాన ప్రతిపక్షం బీజేపీ ఈ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంది. దీంతోపాటు టీఎంసీ సుదీర్ఘ కాలం అధికారంలో ఉండటంతో సాధారణంగా ప్రజా వ్యతిరేకత ఉంటుందని.. అది తమకు అనుకూలిస్తుందని భావిస్తోంది.

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య ఆధ్వర్యంలో గాదె కేశవరెడ్డి పుట్టినరోజు వేడుక

### పినపాక నియోజకవర్గం అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లినేని సురేష్..



**అశ్వాపురం: ఏప్రిల్ 8 :** మండల పరిధిలోని గౌతమి నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి పుట్టినరోజు వేడుకను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య ఆధ్వర్యంలో నిర్వహించి కేక్ కట్ చేసి అనంతరం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య మాట్లాడుతూ... 52వ పుట్టినరోజు ముగించుకొని 53వ సంవత్సరంలో అడుగుపెడుతున్న డైనమిక్ లీడర్ కేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ గత 30 సంవత్సరాలు పైగా కాంగ్రెస్ పార్టీకి ఆయన ఏనాలేని అందిస్తున్న మండలంలో ఎంతోమంది యువతను రాజకీయంలో ప్రోత్సహిస్తూ ముందు నడిపించి పార్టీ బలోపేతనికి కృషి చేసి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీని వీడకుండా నేడు కాంగ్రెస్ పార్టీ గెలవడంలో తన వంతు పాత్ర పోషించారని, ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారు ఇలాంటి వారిని పార్టీ గుర్తించి వారికి తగిన గుర్తింపు ఇస్తుందని తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు భద్ర రెడ్డి, వరప్రసాద్, దొసపాటి చింటు, పాష, ఎంహెచ్ది రాష్ట్ర యూత్ అధ్యక్షులు గొల్లపల్లి నరేష్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ సభ్యులు పినపాక నియోజకవర్గం ధనసరి సూర్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ ఎన్నికలలో మోడీ ప్రభంజన సునామీలో

# ఈ రెండు పార్టీల అడ్రస్ గల్లంతే






### చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు-రాష్ట్ర ప్రజలు -దేశ ప్రజలు మరొక్క మారు మోడీ సర్కార్ రావాలి అని కోరుకుంటున్నారు: శేరిలింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే, కార్యవర్గ సభ్యులు -రవి కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 8 :** చేవెళ్ల రోడ్డు జే .పి. ఎల్ కన్వెన్షన్ హిమాయత్ నగర్ లో నిర్వహించిన పార్లమెంటుకు సంబంధించిన ఏడు నియోజకవర్గాల బూత్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి,పార్లమెంటు ఇంచార్జ్ మల్లారెడ్డి, అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి శక్తి కేంద్ర ఇన్చార్జులు -బూత్ అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర పద అధికారులు సోషల్ మీడియా, వివిధ పార్టీ హెూదాలున్న సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ చాలా బలంగా ఉందని నరేంద్ర మోడీ శక్తి - ఆశయం ముందు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఫరార్ కావడం ఖాయమని పక్క పార్టీ నేతలను తీసుకువచ్చి బరిలోదించే దౌర్భాగ్య పరిస్థితిలో ఆ పార్టీలు ఉన్నాయని తెలుపుతూ, నియోజకవర్గంలో శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలు ఏర్పరచుకొని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు కృషి చేయడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని ,చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఓట్లను తీసుకువచ్చి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీ కి, కిషన్ రెడ్డి కి చేవెళ్ల సీటును కానుకగా ఇస్తామని కార్యకర్తల సమక్షంలో రవికుమార్ యాదవ్ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, డివిజన్ అధ్యక్షులు , కంటెస్టెడ్ కార్పొరేటర్స్, మహిళా మోర్చా, యువ మోర్చా, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ స్థాయి అధ్యక్షులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8,**కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ని కలిసి శు భకార్యాలకు ఆహ్వానించగా పలువురు ప్రజలు సమస్యలను విన్నవించుకున్నారు. దీనికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద సానుకూలంగా స్పందించారు.

# కాకతీయ మహాసంస్థానము



**హనుమకొండ:** కాకతీయుల అధిష్ఠాన దేవి వైకుంఠవాసిని ఓరుగల్లు లోని అతిప్రాచీనమైన సుమారు 2000 సం క్రితం చరిత్ర ఆధారంగా విరాజిల్లుతున్నశ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవాలయములో నూతన ఉగాది వత్సరమున చైత్ర శుపాద్యమి 9-4-2024 మంగళవారం నుండి చైత్ర శునవమి? 17-4-2024బుధవారం వరకు రోజు ఒక్కరకమైన 21 కిలోల పుష్పాలతో పుష్పయాగము శ్రీ హనుమద్గిరి పద్మాక్షిచారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరియు సభ్యుల సమక్షం లో నిర్వహించబడును.కావున ఇట్టి మహోత్సవములో భక్తులు స్వహస్త,పరహస్తాల తో ధన,కనక,వస్తు,రూపాల్లో సహకరించి అమ్మవారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరుతున్నాము.

వంశపారం పర్య అర్చకులు/ధర్నకర్తలు బ్రహ్మ శ్రీ నాగిళ్ళ శంకర్ శర్మ
దేవాలయ ఆస్థాన వేద పండితులు బ్రహ్మశ్రీ నాగిళ్ళ షణ్ముఖ పద్మనాభ అవధాని

## ఈ నెల 15లోగా ఇంటర్ పరీక్షల ఫలితాలు!!

**అమరావతి, ఏప్రిల్ 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం, మార్కుల స్కానింగ్ ప్రక్రియ పూర్తైంది. ఏప్రిల్ 7వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన ప్రక్రియలను బోర్డు పూర్తి చేసింది. మూల్యాంకన ప్రక్రియను మరోమారు పునఃపరిశీలన చేసేందుకు మరో వారం రోజులు సమయం పట్టే అవకాశం ఉంది. ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఒకటికి రెండు సార్లు తరవుగా చెక్ చేసి ఈ నెల 15వ తేదీ నాటికి ఇంటర్ ఫలితాలు వెలువరించేందుకు ఇంటర్ బోర్డ్ సన్నాహాలు చేస్తోంది. కాగా ఈ ఏడాది మార్చి 1 నుంచి 20 వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10,52,673 మంది విద్యార్థులు హాజరైన సంగతి తెలిసిందే. రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులతో కలిపి మొత్తం 10 లక్షలకుపైగా మంది పరీక్షలు రాశారు. వీరిలో ఇంటర్ మొదటి ఏడాది 5,17,617 మంది, ఇంటర్ రెండో ఏడాది 5,35,056 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో మొత్తం 52,900 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. ఈసారి జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో 75 మంది విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు యత్నించగా.. వీరిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. మరోవైపు తెలంగాణలోనూ ఇంటర్ ఫలితాలను ఏప్రిల్ నాలుగో వారంలో లేదంటే మే మొదటి వారంలో ప్రకటించేందుకు ఇంటర్ బోర్డు కసరత్తులు చేస్తోంది. తెలంగాణలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షలకుపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల మూల్యాంకనం కోసం రాష్ట్రవ్యాప్తంగా 16 స్పాట్ వాల్యుయేసన్ కేంద్రాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 60 లక్షల పేపర్లను 20 వేల మంది అధ్యాపకులు మూల్యాంకనం చేస్తున్నారు. మూల్యాంకనం ముగిసిన తర్వాత పలు రకాలుగా పరీక్షించిన తర్వాతే ఆ మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 8,**
రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీ లో షాబాన ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో హాఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్ మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని ఎమ్మెల్యే గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , గత ప్రభుత్వం హయాంలో ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని ,మానిఫెస్టోలో లేని అంశాలను కూడా ప్రవేశపెట్టినది అని ముస్లిం ల సంక్షేమానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని,ముస్లిం ప్రజానీకానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా ఉన్నారని ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ,షాదిముబారక్ పథకం ద్వారా ప్రతి పేదింటి ముస్లిం ఆడపిల్లకు 1 ,00 ,116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని .మైనారిటీ గురుకుల స్కూల్స్ ను ప్రారంభించడం జరిగినది . మైనారిటీ ల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది అని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో హాఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నుంచి శ్రీరామ నవమి వరకు..




చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి అంటే 'ఉగాది' నుంచి మనకు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. అలాగే ఋతువులలో తొలి ఋతువైన వసంతఋతువు మొదలవుతుంది. ఈ వసంతఋతువుకు ఎంతో ప్రముఖ్యత ఉంది. శిశిరంలో %ాా%. ఆకులు రాల్చి సర్వస్వం కోల్పోయిన ప్రకృతికాంత%ాా%నవ పల్లవాలతో చిగిర్చి , పూల సోయగాలతో కనువిందులు చేస్తూ , సుగంధాల సేవలతో ప్రకృతి పురుషునకు మకరందాల విందులు అందించే.. ఈ వసంతఋతువు అంటే గుణరహితుడైన ఆ పరమాత్మనకు కూడా ఇష్టమే. అందుకే%ాా% 'ఋతూనా కుసుమాతరః' అని 'గీత'లో చెప్పాడు పరమాత్ముడైన శ్రీకృష్ణుడు. అనంతమైన కాలంలో , కేవలం ఏడాదికో రెండు నెలలు ఆయుష్షు ఉండే ఈ వసంతఋతువుకు ఎందుకంత ప్రాధాన్యత ?

ఈ వసంత ఋతువులోనే దేవదేవుడైన శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవునిగా అవనిపై అవతరించాడు. అదే శ్రీరామావతారం. అంతవరకూ రాక్షసుల యుద్ధాలతో విసిగి వేసారిన సర్వలోకాలు శ్రీరామ జననంతో మంచి రోజులు వచ్చాయని సంతోషించాయి. పుడుతునే సకల జీవకోటికీ ఆనందాన్ని కలిగించినవాడు శ్రీరాముడు. అందుకే.. సంవత్సరంలో తొలి పండుగ అయిన ఉగాది నుంచి శ్రీరామనవమి వరకూ 'వసంత నవరాత్రులు' సంబరంగా జరుపుకోవడం ఆచారమైంది. అయితే%ాా% తొమ్మిది రాత్రులే ఎందుకు జరుపుకోవాలి ? పదిరాత్రులు జరుపుకోకూడదా ? ఏమిటీ లెక్క ? అనే సందేహం చాలామందికి కలుగుతుంది. 'నవ' అంటే 'తొమ్మిది' అని 'కొత్త' అని రెండు అర్థాలు ఉన్నాయి. 'కొత్త' అంటే%ాా
అంతవరకూ రాక్షస బాధలతో శోకమయంగా గడిపిన రాత్రులు పోయి ఆనందమయ నవరాత్రులు వచ్చాయి అని అర్థం. ఇక తొమ్మి రాత్రులు ఎందుకుచేయాలంటే%ాా.

భగవంతుని ఆరాధనలో 'భక్తి' తొమ్మిది రకాలు
శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్య మాత్మనివేదనం
శ్రవణం -- కీర్తనం -- స్మరణం -- పాదసేవనం -- అర్చనం -- వందనం -- దాస్యం -- సఖ్యం -- ఆత్మనివేదనం. ఇవి నవవిధ భక్తిమార్గాలు. భాగవతోత్తములుగా ప్రసిద్ధిగాంచిన ఎందరో భక్తులు ఈ నవవిధ భక్తి మార్గలలో ఏదో ఒక మార్గాన్ని ఎంచకుని పరమాత్మని సన్నిధి చేరుకున్నవారే.నవరాత్రులు తొమ్మిది రోజులు ఒక్కొక్క రోజు , ఒక్కొక్క భక్తి మర్గాన్ని ఎంచుకుని , అలా తొమ్మిది రోజులు తొమ్మిది భక్తి మార్గాలతో భగవంతుని సేవించి తరించడానికే-- ఈ నవరాత్రులను ఏర్పాటు చేసారు మన ఋషులు.వసంత నవరాత్రి మహిమద్వాఋతూ యమదంష్ట్రాఖ్యౌ నృణాం రోగకరావుభౌఎశరద్వసంత నామానౌ తస్మాత్ దేవీం ప్రపూజయేత్ఎసంవత్సర చక్రంలో వసంత శరదృతువులు రెండూ ప్రాణులకు రోగకారకమైనవి. కోరలతో భయంకరంగా ఉన్న తన నోరు తెరుచుకొని వికటాట్టహాసం చేస్తూ , ప్రాణులను మృత్యుదేవత కబళించడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది. అలా మృత్యుముఖంలో పడకుండా తప్పించుకోదలచిన వారు పరమేశ్వరిని సేవించి ఆమె అనుగ్రహాన్ని పొందాలి. అపమృత్యు వినాశినియై , సర్వాపద్లినివారిణియై విరాజిల్లే ఆ జగన్మాతను ప్రార్థించిన వారు ఆ యా ఋతువుల్లో రోగభాధలను , మృత్యుభయాన్ని జయించగలుగుతారని , ఇందుకై నవరాత్రులలో పరమేశ్వరిని పూజించాలని వ్యాసుడు జనమేజయునకు నవరాత్రి పూజా విధానాన్ని వివరించాడు.సంవత్సరారంభంలో చైత్ర శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు గల తొమ్మిది రోజులూ వసంత నవరాత్రాలు అని , అర్ధ సంవత్సరం గడచిన తర్వాత శరదృతువు ఆరంభంలో ఆశ్వయుజు శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు గల తొమ్మిది రోజులూ శరన్నవరాత్రులు అని వ్యవహరింప బడతాయి. వసంత నవరాత్రులలో శ్రీరామచంద్రుని మనం ఆరాధిస్తాం. రామచంద్రుడు పురుష రూపంలో ఉన్న లలిలతాదేవి అని సాధకుల విశ్వాసం. "శ్రీరామో లలితాంబికా" అని పురాణాలు వివరిస్తున్నాయి. నేటికీ ఉత్తర భారతదేశంలో రామలీలా మహోత్సవాలు అనే పేరుతో నవరాత్రులలో దేవీ పూజలు నిర్వహించే సంప్రదాయం ఆచరణలో ఉన్నది. శరన్నవరాత్రులలో దేవిని ఆరాధించడం అనూచారంగా వస్తున్న ఆచారం.మానవునికి మళ్ళీ మళ్ళీ మాతృగర్భంలో నరకయాతనలు రాకుండా ఉండడానికి , తొమ్మిది నెలలు జీవుడు పడవలసిన బాధలు పునరావృతం కాకుండా ఉండడానికి , ప్రశాంత స్థితిని అనుభవించడానికి , నవరాత్రులలో ఆదిశక్తిని ఆరాధించాలని వ్యాసమహర్షి లోకానికి వెల్లడించాడు.వసంత నవరాత్రులలో , శరన్నవరాత్రులలో పరాశక్తిని అరాధించి అబీష్టసిద్ధిని పొందినవారు ఎందరో ఉన్నారు.రామచంద్రమూర్తి సీతాన్వేషణ ప్రయత్నంలో ఉండగా ఋష్యమూక పర్వతంపై సుగ్రీవునితో స్నేహం కలిసిన తర్వాత దేవిని ఆరాధించి సత్ఫలితం పొందాడు. దుర్భరమైన దారిద్ర్యంతో బాధపడుతున్న ఒక వైశ్యుడు దారిద్ర్య నివారాణోపాయం చెప్పవలసిందిగా ఒక విప్రుని ప్రార్థించి , దేవీ నవరాత్రి పూజలను గురించి తెలుసుకొని , దేవిని ఆరాధించి , సకల సంపదలనూ పొంది, దారిద్ర్యం నుండి విముక్తుడయ్యాడు. అజ్ఞాతవాసం ఆరంభించబోతూ , పాండవులు విరాట నగరంలో ప్రవేశించే ముందు జగన్మాతను సేవించి నిర్విఘ్నంగా అజ్ఞాతవాసం నిర్వహించి కృతార్థులయ్యారు.
శ్రీ మాత్రే నమః..

# జలుబు చేసిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి

**-అందుబాటులో ఉండని వైద్యులు, అందని వైద్యం.**
**-నిధులు ఉన్న నిరుపయోగంగా సౌకర్యాలు,**
**-నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలని డిమాండ్.**
**- షేక్ సాబిర్ అలి,సామాజిక కార్యకర్త**






**జమ్మికుంట:** జమ్మికుంట ప్రభుత్వ 30పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రోగులకు అదనపు సౌకర్యాల దృష్ట్య గతంలో ఆధునికరించటం జరిగింది.ఈ ఆసుపత్రికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి నిత్యం అత్యవసర మరియు దీర్ఘకాలిక మరియు డయాగ్నస్టిక్ మరియు ప్రసూతి సంబంధిత వైద్యం విషయమై వందలాది మంది రోగులు వారి బంధువులు వస్తుంటారు.కానీ అధికారుల పర్యవేక్షణ లోపం మరియు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ పూర్తిస్థాయి వైద్య సేవలు, సౌకర్యాలు అందుబాటులో లేక రోగులు మరియు వారి బంధువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇందులో రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకు వైద్యులకు స్టాఫ్ క్వార్టర్స్ అందుబాటులో ఉన్న కూడా విధుల్లో ఉండి కూడా వైద్యులు అందుబాటులో లేని కారణంగా సకాలంలో వైద్యం అందక రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన దుస్థితి.మరీ ముఖ్యంగా మార్చురి నిర్వహణ సరిగా లేక పోస్టుమార్టం కోసం సైతం ఆసుపత్రి డ్రెస్సింగ్ సిబ్బంది మరియు అటెండర్ లపై ఆధారపడాల్సిన దుస్థితి.ఈ సందర్భంగా వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా సరైన మానిటరింగ్ సిస్టం లేక ఆసుపత్రికి వెచ్చించాల్సిన నిధులలో సైతం అక్రమాలు జరుగుతున్నాయని తెలియుచున్నది. ఇట్టి విషయాలపై ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులచే క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిస్తూ బాధ్యులపై శాఖపరమైన చర్యలతో పాటు ఆసుపత్రిని అప్గ్రేడ్ చేస్తూ ఆసుపత్రి యందు రోగులకు వారి బంధువులకు పూర్తిస్థాయి సేవలను కల్పించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ఆసుపత్రి అభ్యున్నతి మరియు రోగుల అవసరముల దృష్ట్యా రిలే దీక్షల ద్వారా సమస్యల సాకారానికీ ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com